www.prajamantalu.com

సంపుటి : 5
సంచిక : 12
పేజీలు : 8
వెల : రూ. 4

# ప్రజా మంటలు

Prajamantalu Jagtial

మా అక్షరాలు – నిజాల నిప్పుకణికలు

ఎడిటర్ : సిహెచ్.వి ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri



### సిఎం రేవంత్ రంజాన్ మాస శుభాకాంక్షలు



హైదరాబాద్,మార్చి12(ప్రజామంటలు): రంజాన్ మాసం సందర్భంగా ముస్లింలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సిఎంఓ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. రంజాన్ మాసం ఆదర్శవంతమైన జీవనానికి ప్రేరణనిస్తుందని తెలిపారు. ముస్లిం సోదరులు రంజాన్ మాస వేడుకలను సుఖసంతోషాలతో జరుపుకోవాలని, ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని ఆకాంక్షించారు. ముస్లిం మైనార్టీల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని, వారి సంక్షేమానికి అవసరమైన నిధులు కేటాయించి, వారి అభ్యున్నతికి తోడ్పడే కార్యక్రమాలు అమలు చేస్తామన్నారు. రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ శుభాకాంక్షలు తెలిపారు. పవిత్ర రంజాన్ మాసంలో జరిపే ఉపవాస దీక్షలు, ప్రత్యేక ప్రార్థనలతో ప్రజల మధ్య శాంతి, సామరస్య భావనలు వెల్లివిరుస్తాయని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

# కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

### ఆడబిడ్డల ఆశీర్వాదం వల్లే కాంగ్రెస్‌కు అధికారం

### మహాలక్ష్మి స్వశక్తి మహిళా' పథకాన్ని ప్రారంభించిన సిఎం రేవంత్

హైదరాబాద్, మార్చి 12 (ప్రజా మంటలు): తెలంగాణలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఆడబిడ్డల ఆశీర్వాదం వల్లే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన సభలో 'మహాలక్ష్మి స్వశక్తి మహిళ' పథకాన్ని సీఎం ప్రారంభించారు. మాట తప్పకుండా.. మడమ తిప్పకుండా సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారు. ప్రత్యేక రాష్ట్రం ఇస్తే ఏపీలో పార్టీకి తీవ్ర నష్టమని తెలిసినా మనకు రాష్ట్రం ఇచ్చారు. కానీ, కేసీఆర్ పదేళ్లపాటు మహిళలు, ఆడబిడ్డలను పట్టించుకోలేదు. అందుకే మహిళల ఉసురు తగిలి ఆయన పదవి పోయింది. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తే.. కేసీఆర్ కుటుంబానికి కడుపుమంటగా ఉంది. ఆడబిడ్డలకు ఉచిత ప్రయాణం వద్దంటూ ఆటో డ్రైవర్లతో ధర్నా చేయించారు. పేదలకు కార్పొరేట్ వైద్యం అందించే రాజీవ్ ఆరోగ్యశ్రీని కేసీఆర్ నిర్వీర్యం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆ పథకాన్ని రూ.10లక్షలకు పెంచాం. కేసీఆర్, మోదీ కలిసి రూ.400 ఉన్న గ్యాస్ సిలెండర్‌ను రూ.1200 చేశారు. మహిళలకు భారం కావొద్దని మళ్లీ రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నాం. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తానని కేసీఆర్ పదేళ్లు డబ్బా కొట్టారు. పదేళ్లలో ఎంతమందికి ఇచ్చారో చెప్పాలి. మహిళా సంఘాల కోసం ప్రత్యేకంగా 100 మార్కెట్లు నిర్మించి, వారి ఉత్పత్తుల విక్రయం కోసం స్టాళ్లు ఏర్పాటు చేయిస్తాం అన్నారు. సీఎం కుర్చీలో పాలమూరు బిడ్డ కూర్చుంటే కొందరికి కడుపు మండుతోంది. మహిళలు గెలిపించిన ప్రభుత్వాన్ని కూలగొట్టాలని కేసీఆర్, మోదీ కలిసి కుట్రలు చేస్తున్నారు. రైతుల పంటలు కొనని మోదీకి ఎందుకు ఓటు వేయాలి. ఏటా రెండు కోట్ల మందికి ఉద్యోగాలు ఇస్తామని మోదీ అన్నారు. ఈ పదేళ్లలో 20 కోట్ల మందికి ఉద్యోగాలు ఇచ్చారా? తెలంగాణ ఏర్పాటును ఆయన ఎన్నోసార్లు అవమానించారు. సోనియాగాంధీ పార్లమెంట్ తలుపులు మూసివేసి తెలంగాణ ఇచ్చారని విమర్శించారు. రాష్ట్ర ప్రజల చిరకాల కోరిక నెరవేరాలని తలుపులు మూసి బిల్లు పాస్ చేయించారని సీఎం వివరించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 6 గ్యారెంటీలను అమల్లోకి తీసుకువస్తున్నదని, రేవంత్ ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేస్తుందని అన్నారు. మహిళలు అన్నిరంగాల్లో నిలదొక్కుకునేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాటుపడుతున్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధికి చేయూత ఇస్తున్నారు. ఇందులో భాగంగా 'మహాలక్ష్మి స్వశక్తి' మహిళా కార్యక్రమాన్ని రేవంత్‌రెడ్డి సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో మంగళవారం నాడు ప్రారంభించారు. మిగతా 2లో..



### టి-సేఫ్ యాప్ ప్రారంభం

### ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్, మార్చి 12 (ప్రజా మంటలు): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం టి-సేఫ్ యాప్ ను ప్రారంభించారు. మహిళల ప్రయాణ భద్రత కోసం ఈ యాప్ ను రూపొందించారు. టి-సేఫ్ ద్వారా మహిళల భద్రత కోసం ప్రయాణ పర్యవేక్షణ సేవలను పోలీసుశాఖ అందిస్తుంది. కాగా.. అన్ని రకాల మొబైల్‌ఫోన్‌లకు అనుకూలంగా ఉండేలా ఈ యాప్ ను తయారు చేశారు. సచివాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, అధికారులు పాల్గొన్నారు. యాప్.. ఒంటరిగా ఉన్నప్పుడు, ప్రయాణం చేసినప్పుడు మిగతా 2లో..

### ఆర్టీసలో కొత్తగా 25 ఎలక్ట్రిక్ బస్సులు

### నెక్లెస్ రోడ్డులో ప్రారంభించిన భట్టి

### ఆర్టీసీ బలోపేతంతో పాటు, రక్షణకు చర్యలు

హైదరాబాద్, మార్చి 12 (ప్రజా మంటలు): రాష్ట్రంలో టీఎస్ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి వచ్చేశాయి. మంగళవారం నాడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ... 25 ఎలక్ట్రిక్ బస్సులను ఈరోజు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. గతంలో ఆర్టీసీ సిబ్బంది జీతాల కోసం ఇబ్బంది మిగతా 2లో..




### యాదాద్రిలో ఎలాంటి అవమానం లేదు

### కావాలనే కొందరు రాజకీయం చేస్తున్నారు

### డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క స్పష్టీకరణ

హైదరాబాద్, మార్చి 12 (ప్రజా మంటలు): యాదాద్రి ఆలయంలో తాను కావాలనే చిన్నపీట మీద కూర్చున్నానని, దాన్ని సామాజిక మాధ్యమాల్లో అర్థంపర్థం లేకుండా ట్రోల్ చేస్తున్నారని



తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రాజకీయ లబ్ధిపొందం ఎలా అన్నది వారి లక్ష్యం అన్నారు. ఇందులో తనకెలాంటి అవమానం జరగేలదన్నారు. బంజారాహిల్స్‌లో నిర్వహించిన సింగరేణి అతిథిగృహ శంకుస్థాపన కార్యక్రమంలో




### తప్పుడు సమాచార వ్యాప్తికి అడ్డుకట్ట

### గూగుల్‌తో జతకట్టిన ఎన్నికల సంఘం

న్యూఢిల్లీ, మార్చి 12 (ప్రజా మంటలు): సార్వత్రిక ఎన్నికల వేళ కేంద్ర ఎన్నికల సంఘంతో గూగుల్ జట్టు కట్టింది. తప్పుడు సమాచార వ్యాప్తిని అడ్డుకునేందుకు కొన్ని చర్యలు చేపట్టింది. అధీకృత సమాచారం మాత్రమే ప్రజల్లోకి వెళ్లేలా మిగతా 2లో..



### కాంగ్రెస్ పాలనలో కరెంట్ ఏదీ

పంటలు ఎండిపోతున్నా పట్టింపు ఏదీ

మేడిగడ్డపై కాంగ్రెస్ చిల్లర రాజకీయాలు

వందరోజుల్లోనే కాంగ్రెస్ బండారం బయటపడింది

కెసిఆర్ పాలనలో ఈ కష్టాలు లేవని తేలిపోయింది

గులాబీ జెండానే తెలంగాణకు అండ

బిఆర్ఎస్ గెలిస్తేనే తెలంగాణకు భవిష్యత్

కాంగ్రెస్‌ను గెలిపిస్తే వారు అన్నట్లే చేస్తారు

ఆరు గ్యారెంటీలు కాదుకదా...అసలు పట్టించుకోరు

కరీంనగర్ కదనభేరి సభలో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్

కరీంనగర్, మార్చి 12 (ప్రజా మంటలు): రెప్పపాటు కరెంట్ పోకుండా కరెంట్ ఇచ్చిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వం ఘనతేనని మాజీ సిఎం, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అన్నారు. రైతులను ఆదుకోవాలని రైతుబంధు ఇచ్చామన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను గెలిపించాలని, గులాబీ మిగతా 2లో..

### కాళేశ్వరం ప్రాజెక్టుపై రిటైర్డ్ జడ్జీతో విచారణ

### అలాగే, యాదాద్రి, భద్రాద్రి పవర్ ప్లాంట్ అక్రమాలపై విచారణ

16 బిసి కార్పోరేషన్ల ఏర్పాటు

డిఎస్సీ 2008 అభ్యర్థులకు ఉద్యోగాలు

ఇందిరమ్మ ఇళ్లకు 22,500 కోట్ల కేటాయింపు

కోదండరామ్, అమిర్ అలీ ఖాన్‌లను తిరిగి ఎమ్మెల్సీలుగా ఎంపిక

కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పినాకిని చంద్రఘోష్ విచారణ

రిటైర్డ్ జడ్జీ నరసింహారెడ్డితో కమిటీ ఏర్పాటు

తెలంగాణ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు

హైదరాబాద్, మార్చి 12 (ప్రజా మంటలు): తెలంగాణ కేబినేట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. 16 బిసి కార్పోరేషన్ల ఏర్పాటు, డిఎస్సీ 2008 అభ్యర్థులకు ఉద్యోగాలు, ఇందిరమ్మ ఇళ్లకు 22,500 కోట్ల కేటాయింపు చేయాలని నిర్ణయించింది. అలాగే కోదండరామ్, అమిర్ అలీ ఖాన్‌లను తిరిగి ఎమ్మెల్సీలుగా ఎంపిక చేస్తూ కేబినేట్ తీర్మానించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం నాడు క్యాబినెట్ భేటీ జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు అమోదం తెలిపారు. ఈ భేటికి సంబంధించిన వివరాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి , శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ మీడియాకు తెలిపారు. 16 కార్పొరేషన్ల ఏర్పాటుకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో సమావేశమైన మంత్రివర్గం పలు అంశాలపై మిగతా 3లో..



### కుప్పకూలిన రష్యా మిలిటరీ కార్గో విమానం

### 15 మంది దుర్మరణం, పలువురికి గాయాలు




మాస్కో మార్చి 12 (ప్రజా మంటలు): టేకాఫ్ సమయంలో 15 మందితో వెళ్తున్న రష్యన్ -76 మిలిటరీ కార్గో విమానం కూలిపోయింది. మాస్కోకు ఈశాన్యంలో ఉన్న ఇవానోవో ప్రాంతంలోని ఎయిర్ ఫీల్డ్ నుంచి టేకాఫ్ అవుతుండగా మంగళవారం విమానం కూలిపోయినట్లుగా రష్యా తెలిపింది. మిగతా 2లో..

### దేశవ్యాప్తంగా 30 చోట్ల ఎన్ఐఏ సోదాలు..




న్యూఢిల్లీ, మార్చి 12 (ప్రజా మంటలు): దేశవ్యాప్తంగా ఎన్ఐఏ అధికారులు దాదాపు 30కి పైగా చోట్ల సోదాలు నిర్వహిస్తున్నారు. పంజాబ్, హర్యానా, రాజస్థాన్, చండీఘడ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లోని 30 చోట్ల జాతీయ దర్యాప్తు సంస్థ చేస్తుంది. ఉగ్రవాదుల, గ్యాంగ్ స్టర్లతో లింకున్న మిగతా 2లో..

## ప్రజా నాడి




### దేశవ్యాప్తంగా మరో 10 వందే భారత్ రైళ్లు

### జెండా ఊపి ప్రారంభించిన ప్రధాని మోడీ

### వర్చువల్ కార్యక్రమంలో పాల్గొన్న సిఎం రేవంత్



న్యూఢిల్లీ/హైదరాబాద్,మార్చి12(ప్రజా మంటలు): ఒకేసారి దేశవ్యాప్తంగా 10 వందే భారత్ హైస్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను వర్చువల్ విధానంలో ప్రధాని మోదీజెండా ఊపి ప్రారంభించారు. వీటితో మొత్తం ఈ రైళ్ల సంఖ్య 51కి చేరుకుంది. ప్రధాని మోదీ ప్రారంభించిన రైళ్లలో సికింద్రాబాద్-విశాఖపట్నం, అహ్మదాబాద్-ముంబై సెంట్రల్, మైసూరు-డాక్టర్ ఎంజీఆర్ సెంట్రల్ (చెన్నై), పాట్నా-లక్నో, న్యూ జల్పైగురి-పాట్నా, పూరీ-విశాఖపట్నం, లక్నో-డెహ్రాడూన్, కలబురగి - సర్ ఎం విశ్వేశ్వరయ్య, రాంచీ - వారణాసి, ఖజురహో- ఢిల్లీ (నిజాముద్దీన్) ప్రాంతాలు ఉన్నాయి. ఈ రైళ్లు 45 రూట్లలో ప్రాయణించనున్నాయి. పూరీనుంచి విశాఖ, సికింద్రాబాద్ నుంచి విశాఖ మధ్య వందేభారత్ పరుగులు మొదలయ్యాయి. అహ్మదాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ రెండు సహా మొత్తం 10 కొత్త హైస్పీడ్ వందే భారత్ రైళ్లను ప్రధాని నరేంద్ర మోదీ జెండా ఊపి ప్రారంభించారు. పలు రైల్వే ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేసిన అనంతరం మోదీ మాట్లాడుతూ కాంగ్రెస్‌పై మిగతా 2లో..

### రైలు పట్టాలపై జీవితం ప్రారంభించా

అందుకే వారి కష్టాలు బాగా తెలుసు

గత పదేళ్లలో రైల్వేల గణనీయ ప్రగతి

పలు కార్యక్రమాలను ప్రారంభించిన మోడీ



అహ్మదాబాద్,మార్చి12 (ప్రజా మంటలు): రైలు పట్టాలపై తన జీవితాన్ని ప్రారంభించానంటూ ప్రధాని నరేంద్ర మోదీ గతాన్ని గుర్తు చేసుకొన్నారు. అందుకే అక్కడ ఉండే కష్టాల గురించి బాగా తెలుసన్నారు. అహ్మదాబాద్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో దేశవ్యాప్తంగా రూ. 85 వేల కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులకు మంగళవారం మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మిగతా 2లో..

### హర్యానా కొత్త సీఎంగా నయాబ్ సింగ్ సైనీ

### ఎంపిక చేసిన బిజెపి అదిష్టానం

### అభినందించిన బిజెపి శ్రేణులు

చండీఘడ్, మార్చి 12 (ప్రజా మంటలు): హర్యానాలో బీజేపీ సీనియర్ నేత, సీఎం మనోహర్ లాల్ ఖట్టర్ రాజీనామా నేపథ్యంలో కొత్త సీఎంకు సంబంధించిన అధికారిక ప్రకటన కూడా పార్టీ నుంచి వెలువడింది. హర్యానా కొత్త సీఎంగా నయాబ్ సింగ్ సైనీని ఎంపిక చేసినట్లు ప్రకటించింది. ఈ నేపథ్యంలో సైనీ సాయంత్రం 5 గంటలకు హర్యానా సీఎంగా మిగతా 2లో..



# కాళేశ్వరం ప్రాజెక్టుపై రిటైర్డ్ జడ్జీతో విచారణ

దాదాపు రెండున్నర గంటలసేపు చర్చించింది. ఈ సందర్భంగా 16 బీసీ, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది.
ముదిరాజ్, యాదవ, మున్నూరు కాపు, పద్మశాలి, మేరు కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈబీసీలకు రెడ్డి కార్పొరేషన్‌తో పాటు వైశ్య, మైనార్టీ, సంత్‌సేవాలాల్ కార్పొరేషన్ ఏర్పాటుకు తీర్మానం చేశారు.గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల విషయంలోనూ తెలంగాణ కేబినెట్ చర్చించినట్లు తెలుస్తోంది. ప్రొఫెసర్ కోదండరాం, జర్నలిస్ట్ అమీర్ అలీఖాన్ పేర్లను ఎమ్మెల్సీలుగా ప్రతిపాదిస్తూ మరోసారి గవర్నర్ తమిళిసైకి పంపించాలని మంత్రివర్గం తీర్మానించింది. కొత్త రేషన్ కార్డుల జారీకి తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. అర్హులైన వారందరికీ తొందరలోనే తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయించింది. రేషన్ కార్డు లేకుండా ఆరోగ్యశ్రీ అమలుకు కూడా కసరత్తు చేస్తున్నారు. అలాగే ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లు అందించాలని తీర్మానించింది. రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల కోసం రూ.22,500 కోట్లు కేటాయించాలని నిర్ణయించింది. సమావేశానంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు . ఇందులో భాగంగానే మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకొస్తున్నామని చెప్పారు. మహాలక్ష్మీ పథకం ద్వారా ఇప్పటికే మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించామని చెప్పారు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ కూడా ఇస్తున్నామన్నారు. త్వరలో ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ మహిళా రైతు బజార్ల ఏర్పాటు చేస్తామా తెలిపారు. ఇక, మహిళా సంఘాలకు రూ.10లక్షల వరకు బీమా ఇచ్చేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందని వెల్లడించారు. రాష్ట్రంలో ఇండ్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ సర్కార్.. ఈ పథకం అమలు కోసం నిధులను విడుదల చేసింది. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. తొలి విడుతలో మొత్తం నాలుగున్న లక్షల ఇళ్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు కోసం రూ.22,500కోట్ల నిధులు విడుదల చేశామని తెలిపారు. త్వరలోనే అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డులు ఇస్తామని చెప్పారు. బిసి, ఎస్సి, ఎస్సి కులాలకు కొత్త కార్పొరేషన్లు, డిఎస్సి 2008 అభ్యర్థులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించిదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణకు జస్టిస్ పినాకిని చంద్రఘోష్ నేతృత్వంలో కమిటి ఏర్పాటు చేయనున్నట్లు స్పష్టం చేశారు. అలాగే, యాదాద్రి, భద్రాద్రి పవర్ ప్లాంట్ అక్రమాలపై విచారణకు రిటైర్డ్ జడ్జీ నరసింహారెడ్డితో కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. వంద రోజుల్లో విచారణను పూర్తి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.మరో రెండు రోజుల్లో రైతు బంధు వేస్తామని మంత్రులు స్పష్టం చేశారు. హౌసింగ్ కార్పొరేషన్ పునరుద్ధరణ, మహిళా సంఘాలకు రూ.10లక్షల వరకు బీమా, ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ మహిళా రైతు బజార్లు ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందని వెల్లడించారు. మరో రెండు రోజుల్లో రైతుబంధు వేస్తామని మంత్రులు స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ఇరిగేషన్ అవకతవకలపై విచారణ కోసం జస్టిస్ పినాకిని చంద్ర ఘోష్‌తో కమిటీతో విచారణ చేయిస్తారు. వేసవిలో తాగునీటి కోసం ఇబ్బంది లేకుండా జాగ్రత్త తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మహిళా సాధికారత కోసం 15 అంశాలతో ప్రత్యేక కార్యక్రమం కోసం క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని మంత్రులు తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులందరం ఒక టీమ్‌గా పని చేస్తున్నామని అన్నారు. మేము ఎన్నికల కోసం నిర్ణయాలు తీసుకోవడం లేదు. ప్రజల కోసం నిర్ణయాలు తీసుకుంటున్నాం అన్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోపే చెప్పినవి చేస్తున్నాం. బావబామ్మర్దులుజాగ్రత్తగా మాట్లాడాలని కేటీఆర్, హరీశ్‌రావులని ఉద్దేశించి అన్నారు. ఇకనైనా బీఆర్ఎస్ నేతలు ప్రతిపక్ష పాత్ర పోషించాలని అన్నారు. గులాబీ నేతలు రోజూ ప్రభుత్వంపై విమర్శలు చేస్తే ఊరుకోం.వారు మాట్లాడకపోతే మేము ఆర్థిక క్రమశిక్షణతో ఉంటాం అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ లక్ష అబద్దాలు చెప్పాడు అని మంత్రి కోమటి రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపోతే గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ప్రొఫెసర్ కోదండరాం, జర్నలిస్టు అమీర్ అలీఖాన్‌ల పేర్లను కేబినెట్ మరోసారి తీర్మానించింది. హైకోర్టు ఆదేశాలతో ఈ రెండు పేర్లను రాష్ట్ర ప్రభుత్వం మరోసారి గవర్నర్ తమిళిసైకి పంపించనుంది. ఇంతకు ముందు కూడా ఈ పేర్లను ఖరారు చేశారు. గవర్నర్ ఆమోదించారు. ఇక ప్రమాణ స్వీకారమే తరువాయి అనుకున్న సమయంలో కోర్టు చిక్కులు పడ్డాయి. ఇప్పుడు మరోసారి వారి పేర్లనే రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కేబినెట్ సిఫారసు చేస్తోంది. హైకోర్టు ఆదేశాల మేరకు కేబినెట్ మరోసారి పేర్లను సిఫారసు చేసింది.

# బడ్జెట్ లో రైల్వేకు కేంద్రం అధిక ప్రాధాన్యత

## నాంపల్లిలో త్వరలో కొత్త రైల్వే స్టేషన్ పనులు

### కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి



హైదరాబాద్,మార్చి12 (ప్రజా మంటలు):
ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ%ూ%ఇప్పటి వరకు మూడు వందే భారత్ రైళ్లను ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు. ప్రయాణికుల అనుగుణంగా సికింద్రాబాద్ నుంచి విశాఖ కు వందే భారత్ రైలు నడవడం గొప్ప విషయం అన్నారు. తెలంగాణ లో ఖాజీపేట్ రైల్ కోచ్ ప్రారంభం%ూ%.చర్లపల్లి లో కొత్త రైల్వే స్టేషన్ నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కు రూ 750 కోట్ల పనులతో పున: నిర్మాణ పనులు జరుగుతుందని తెలిపారు. అదే విధానంగా నాంపల్లి లో త్వరలో రూ 350 కోట్ల నిధులతో కొత్త రైల్వే స్టేషన్ పనులు జరుగుతున్నాయని తెలిపారు. దేశ వ్యాప్తంగా రూ 85 వేల కోట్ల రైల్వే పనులు జరుగుతున్నాయని అన్నారు.రైల్వే అభివృద్ధి కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పాల్గొన్నారు. త్వరలో కోమరవేల్లి కొత్త స్టేషన్ కు శ్రీకారం చుడుతున్నామని అన్నారు. 9 ఏళ్ల పాలనలో దేశంలో వేల కోట్లతో రైల్వే అభివృద్ధి పనులు జరిగాయని అన్నారు.గడిచిన పదేళ్ల పాటు రైల్వే వ్యవస్థ ప్రగతి పథంలో ముందుకు వెళ్లాయన్నారు. జాతీయ బడ్జెట్ లో కేంద్రం రైల్వేకు అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. వందే భారత్ ఎక్స్ప్రెస్ రైళ్లు మెరుగైన సేవలు అందిస్తున్నాయన్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పనులు వేగంగా జరుగుతున్నాయని, ఇప్పటివరకు 20 శాతం పనులు పూర్తి అయ్యాయన్నారు. 85 వేల కోట్ల రైల్వే అభివృద్ధి పనులను ప్రధాన మంత్రి ప్రారంభిస్తారన్నారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్ 90 శాతం పూర్తి అయిందని, త్వరలోనే టెర్మినల్ ను అందుబాటులోకి వస్తుందన్నారు.తెలంగాణలో మొదలయ్యే ఈ భారత్ శ్రేణిలో వందే భారత్ రైలు ఇది నాలుగవది. సికింద్రాబాద్ - విశాఖపట్నం మధ్య ఈ ట్రైన్ పరుగులు పెట్టనుంది. అయితే, ఇప్పటికే ఈ రెండు స్టేషన్ల మధ్య నడుస్తున్న వందే భారత్ రైలు 100 శాతం ఆక్యుపెన్సీతో కొనసాగుతుంది. ప్రయాణికుల డిమాండ్, అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఇదే మార్గంలో మరో వందే భారత్ రైలును ప్రవేశ పెట్టారు. రేపటి (మార్చి 13) నుంచి ఈ రైలు ప్రయాణికులకు అందుబాటులోకి రాబోతుంది. విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్‌కు తొలి సర్వీస్ నడుస్తుంది అన్నమాట. ఇక, మార్చి 15వ తేదీ శుక్రవారం నుంచి సికింద్రాబాద్ - విశాఖ సర్వీసులు ప్రారంభమవుతాయి. ఇవాళ బుకింగ్స్ ప్రారంభం అవుతాయి. ట్రైన్ నంబర్ 20707 సికింద్రాబాద్-విశాఖపట్నం వందేభారత్ రైలు సికింద్రాబాద్‌లో ఉదయం 5.05కు బయల్దేరుతుంది.విశాఖపట్నం మధ్యాహ్నం 1. 50 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ట్రైన్ నంబర్ 20708 విశాఖపట్నం - సికింద్రాబాద్ సర్వీస్ మధ్యాహ్నం 2.35 గంటలకు విశాఖలో బయల్దేరి.. రాత్రి 11.20గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. అయితే, వందే భారత్ రైలు సికింద్రాబాద్‌లో ఉదయం 5.05కు బయల్దేరి వరంగల్ 6.40, ఖమ్మం 7.45, విజయవాడ 9.10, రాజమండ్రి 11.02, సామర్లకోట 11.45, విశాఖపట్నం 1.50కు బయలుదేరుతుంది. ఒక్కో స్టేషన్‌లో నిమిషం మాత్రమే ఆగుతుంది. విజయవాడలో మాత్రమే ఐదు నిమిషాల హాల్ట్ ఉంటుందని రైల్వే శాఖ తెలిపింది. ఇందులో ఏడు ఏసీ ఛైర్ కోచ్‌లతో పాటు ఒక ఏసీ ఎగ్జిక్యూటివ్ ఛైర్ కార్ ఉంటాయి. ఈ రైలులో దాదాపు 530 మంది ప్రయాణం చేయొచ్చు. ఇక, సికింద్రాబాద్-విశాఖపట్నం వందే భారత్ రైలును ప్రధాని నరేంద్ర మోడీ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి వర్చువల్‌గా పచ్చజెండా ఊపి ప్రారంభించనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే శాఖ ప్రకటించింది.

## బీజేపీలో శరత్ కుమార్ పార్టీ విలీనం..



తమిళనాడు, మార్చి 12
పజా మంటలు): సార్వత్రిక ఎన్నికల వేళ తమిళనాడులో పొలిటికల్ ఈక్వేషన్స్ మారుతున్నాయి. ప్రముఖ సినీ నటుడు శరత్ కుమార్ కీలక నిర్ణయం తీసుకున్నారు. తన పార్టీ ఆల్ ఇండియా సమతువ మక్కల్ కట్చి.. ఏఐఎస్ఎంకేను బీజేపీలో విలీనం చేయడం ఆసక్తిగా మారింది. తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై సమక్షంలో పార్టీని విలీనం చేశారు. చెన్నైలో ఏఐఎస్ఎంకే కార్యకర్తలకు శరత్ కుమార్ సందేశమిచ్చారు. దేశ ఐక్యత కోసం ప్రధాని మోదీ కృషి చేస్తున్నారని కితాబిచ్చారు. అలాగే భారత్ ఆర్థిక వృద్ధి కోసం శ్రమిస్తున్నారని కొనియాడారు. డ్రగ్స్ కల్చర్ ను అంతం చేసి యువత మంచి భవిష్యత్తు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారని ప్రశంసించారు. తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు 2026లో జరగనున్నాయి. ఆ ఎన్నికల్లో బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు పని చేయాలని తన పార్టీ కార్యకర్తలకు శరత్ కుమార్ పిలుపునిచ్చారు. సినీ నటుడు మంచి పేరు సంపాదించిన శరత్ కుమార్ 1996లో రాజకీయాల్లో ప్రవేశించారు. తొలుత డీఎంకేలో చేరారు. 2001 రాజ్యసభ సభ్యుడిగానూ ఎన్నికయ్యారు. అయితే 2006 అసెంబ్లీ ఎన్నికల ముందు శరత్ కుమార్ అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. డీఎంకే వీడారు. వెంటనే తన భార్య రాధికతో కలిసి అన్నాడీఎంకే గూటికి చేరారు. కానీ ఆ పార్టీలో ఎక్కువ కాలం ఇమడలేకపోయారు. కొద్ది కాలానికే అన్నాడీఎంకేను బయటకు వచ్చేశారు. శరత్ కుమార్ 2007 ఆగస్టులో రాజకీయ పార్టీని స్థాపించారు. ఆల్ ఇండియా సమతువ మక్కల్ కట్చిగా పేరు పెట్టారు. ఏ ఎన్నికల్లోనూ ఏఐఎస్ఎంకే పెద్దగా ప్రభావం చూపించలేదు. ఇప్పుడు లోక్ సభ వేళ బీజేపీలో తన పార్టీని విలీనం చేశారు.

## మహిళా ఉద్యోగులకు ఒడిశా ప్రభుత్వం ఊరట

### అదనంగా మరో 10 క్యాజువల్ లీవ్స్ మంజూరు



ఒడిశా,మార్చి12(ప్రజా మంటలు):
సార్వత్రిక ఎన్నికల వేళ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలపై వరాలు జల్లులు కురిపిస్తున్నాయి. ఇటీవల ప్రధాని మోడీ మహిళా దినోత్సవం పురస్కరించుకుని వంట గ్యాస్ ధర వంద రూపాయలకు తగ్గించారు. ఇక ఆయా రాష్ట్రాల్లో నారీమణులకు ఉచిత బస్సు సదుపాయం కల్పిస్తున్నారు. మరికొన్ని రాష్ట్రాల్లో అమలు చేసేందుకు మేనిఫెస్టోలో కూడా పొందుపరుస్తున్నారు. తాజాగా ఒడిశాలో నవీన్ పట్నాయక్ ప్రభుత్వం కూడా మహిళా ఉద్యోగులను దృష్టిలో పెట్టుకుని కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఉన్న క్యాజువల్ లీవ్స్‌కు అదనంగా మరో 10 సీఎల్‌ను మంజూరు చేస్తూ సర్కార్ నిర్ణయం తీసుకుంది. దీంతో సంవత్సరానికి 25 రోజులు సీఎల్‌లు లభించనున్నాయి. ప్రభుత్వ నిర్ణయంపై మహిళా ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో పని చేస్తున్న మహిళా ఉద్యోగులకు ఏడాదికి 25 రోజుల క్యాజువల్ లీవ్ (సీఎల్)ను ప్రవేశపెడుతున్నట్లు ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ మంగళవారం ప్రకటించారు. ఈ నిర్ణయంతో అదనంగా 10 రోజుల %జూ%ను మంజూరు చేసింది. ఈ నిర్ణయంతో మహిళా కార్మికులకు సంవత్సరానికి మొత్తం 25 రోజులు సెలవులు దొరకనున్నాయి. పని ఒత్తిడిలో మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు ముఖ్యమంత్రి కార్యాలయం అధికారిక ప్రకటన విడుదల చేసింది. 1990లో మహిళలకు 33 శాతం ప్రభుత్వ ఉద్యోగాలను రిజర్వ్ చేయడం వంటి కార్యక్రమాలతో లింగ-సమగ్ర విధానాల్లో ఒడిశా ప్రభుత్వం ముందంజలో ఉంది. అంతేకాదు మహిళలు ప్రసవ సమయాల్లో 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు కూడా లభించనున్నాయి. సోమవారం మహారాష్ట్ర ప్రభుత్వం కూడా కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ పత్రాల్లో తల్లి పేరు చేర్చాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఇలా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా ఓటర్లను దృష్టిలో పెట్టుకుని పథకాలు ప్రకటిస్తున్నాయి.

## ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్ల కొరత చాలా ఉంది..!

### పాఠశాలల్లో టీచర్ల కొరత లేకుండా చేయాలి

### - రాజ్యసభ బీజేపీ ఎంపీ లక్ష్మణ్



హైదరాబాద్,మార్చి12 (ప్రజా మంటలు):
రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్ల కొరత చాలా ఉందని రాజ్యసభ ఎంపీ డా.కె లక్ష్మణ్ అన్నారు. ముషీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో నిధులతో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో లక్ష్మణ్ పాల్గొని.. గాంధీ నగర్ డివిజన్ లోని అశోక్ నగర్ రోడ్ నంబర్ 4 లో కాలని వాసుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను ప్రారంభించారు. అనంతరం అశోక్ నగర్ కమ్యూనిటీ హాల్ లో, అడిక్మెట్ ప్రభుత్వ బాలికల పాఠశాలలో నూతన ఫర్నీచర్, ఆర్వో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేద వారి అభివృద్ధి తో పాటు పలు సేవా కార్యక్రమాలు చేపట్టాలని ప్రధాని మోడీ స్ఫూర్తి అన్నారు. ప్రధాని మోడీ స్ఫూర్తితో ఈ రోజు కేంద్ర ప్రభుత్వ సంస్థల యొక్క సౌజన్యంతో ముషీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో పలు కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఇందులో భాగంగానే పలు కాలనీల్లో ఓపెన్ జిమ్ లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కావాల్సిన ఫర్నీచర్, ఆర్వో ప్లాంట్స్ ఏర్పాటు చేశామని.. %ూచీ+జ% సంస్థ యొక్క సౌజన్యంతో ముషీరాబాద్ మరియు గట్కేసర్ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. దాదాపు 3.5 కోట్లతో ఈ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. తాను పుట్టిన ఘట్కేసర్ తో పాటు..పెరిగిన అశోక్ నగర్ అభివృద్ధిలో తన వంతు కర్తవ్యంగా కేంద్ర ప్రభుత్వ సంస్థల సౌజన్యంతో ప్రయత్నం చేస్తున్నానని తెలిపారు. గతంలో రెండు సార్లు ముషీరాబాద్ నుండి ఎమ్మెల్యేగా పని చేశానని అన్నారు. ఇప్పుడు ఉత్తర ప్రదేశ్ నుండి రాజ్యసభ సభ్యుడిగా ఉన్నపటికీ పుట్టిన ప్రాంతం, పెరిగిన ఈ ప్రాంత ప్రజల అవసరాలు తీర్చడం కోసం ఈ అభివృద్ధిలో పాలుపంచుకున్నానని అన్నారు. మోడీ చేస్తున్న అభివృద్ధి నీ ప్రజలు గుర్తిస్తున్నారని తెలిపారు. ప్రపంచంలో దేశం విశ్వాగురువుగా మారుతుందన్నారు. రోడ్లు, భవనాలు, విద్యా సంస్థలు, ప్రభుత్వం తరుపున ఆసుపత్రులు, %ూ×మీ% లాంటి సంస్థలు తెలంగాణాకు ప్రధాని మోడీ అంగించారన్నారు. అసాధ్యం అనుకున్న వాటిని కూడా సాధ్యం చేసిన చూపించారు మన మోడీ తెలిపారు.ముఖ్యంగా 370 ఆర్టికల్, ట్రిపుల్ తలాక్ లాంటి చట్టాలు రద్దు చేశాడన్నారు. మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించాడన్నారు. అయోధ్య రామ మందిర నిర్మాణము చేసిన ఘనత మన ప్రధాని మోడీది అన్నారు. ప్రజల మనోగతానికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం పరిపాలన చేస్తుందన్నారు. సేవా కార్యక్రమాల ద్వారానే ప్రజల మన్ననలు చురగొనాలనే సిద్ధాంతంతో మరిన్ని సేవలు భవిష్యత్తులో కొనసాగిస్తామన్నారు. ప్రజా జీవితంలో నేను ఈ సేవలు చేయడానికి నా పార్టీ ఇచ్చిన అవకాశాన్ని శుభ పరిణామంగా భావిస్తూ ముందుకు వెళ్తానన్నారు. ముషీరాబాద్ పరిధిలో మొత్తం ఆరు ప్రభుత్వ పాఠశాలల్లో ఫర్నీచర్ ఆర్వో ప్లాంట్స్ ఏర్పాటు చేశామన్నారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్నపుడు కూడా టాయిలెట్స్ డ్రింకింగ్ వాటర్ సదుపాయాలు కల్పించామని గుర్తుచేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్ల కొరత చాలా ఉందన్నాడు. గత వారంలో కొన్ని పాఠశాలల్లో పర్యటించినప్పుడు తన దృష్టికి వచ్చిందన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్ల కొరత లేకుండా చేయాలని నా విజ్ఞప్తి అన్నారు.

## ఎమ్మెల్సీలుగా తమకే అర్హత

### దాసోసు, కుర్రాల ప్రకటన

హైదరాబాద్,మార్చి12 (ప్రజా మంటలు):
అయితే తమకు ఎమ్మెల్సీలు అయ్యే అర్హతలు ఉన్నాయని శ్రవణ్ , కుర్రా సత్యనారాయణ అంటున్నారు. గవర్నర్ తిరస్కరిచినప్పుడే .. తెలంగాణ కేబినెట్ మరోసారి వారి పేర్లనే సిఫారసు చేసి ఉంటే గవర్నర్ తప్పక ఆమోదించాల్సి ఉండేది. అయితే ఎన్నికలు రావడంతో కేసీఆర్ ఆ పని చేయలేకపోయారు. చివరికి ఆ రెండు ఎమ్మెల్సీ లు కాంగ్రెస్ ఖాతాలో పడుతున్నాయి. బీఆర్ఎస్ నాయకులు దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణ సోమవారం రరాజ్‌భవన్‌కు వెళ్లారు. హైకోర్టు తీర్పునకు అనుగుణంగా.. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా తమను నామినేట్ చేస్తూ గత ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలకు ఆమోదం తెలపాలని గవర్నర్ తమిళిసైకి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు రాజ్‌భవన్‌లో వారు వినతి పత్రాలు అందజేశారు. హైకోర్టు తీర్పును అమలు చేయాలని పేర్కొన్నారు. అత్యంత పేద కులాలకు చెందిన తమను గత ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో కేబినెట్ ఎమ్మెల్సీలుగా నామినేట్ చేస్తూ గవర్నర్‌కు ప్రతిపాదనలు పంపిందని, ఈ ప్రతిపాదనలను 55 రోజుల తర్వాత గవర్నర్ తిరస్కరించారని శ్రవణ్? అన్నునారు. ఈ విషయంలో తాము కోర్టును ఆశ్రయించగా, రాజ్యాంగ ఉల్లంఘన జరిగినట్టు కోర్టు అభిప్రాయపడిందన్నారు. కోర్టు తీర్పుతో తమ ప్రతిపాదనకు ప్రాణం వచ్చిందని, హైకోర్టు ఇచ్చిన తీర్పును అమలుచేసి పేద కులాలకు చెందిన తమకు గవర్నర్ న్యాయం చేయాలని దాసోజు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్సీలు కావడానికి కావాల్సిన అన్ని అర్హతలు తమకు ఉన్నాయని ఇరువురు నేతలు పేర్కొన్నారు.
సార్వత్రిక ఎన్నికలపై ఈసీ కసరత్తు

## ఢిల్లీలో అధికారులతో కీలక సమావేశం

### దేశవ్యాప్తంగా ఎన్నికల అబ్జర్వర్లకు సూచనలు



న్యూఢిల్లీ,మార్చి12(ప్రజా మంటలు):
సార్వత్రిక ఎన్నికలపై కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. త్వరలోనే ఎలక్షన్ నోటిఫికేషన్ రిలీజ్ చేసేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో ఢిల్లీ విజ్ఞాన్ భవన్ లో చీఫ్ ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ కీలక సమావేశం నిర్వహించారు. దేశవ్యాప్తంగా ఎన్నికల విధుల్లో పని చేసే అబ్జర్వర్లకు సూచనలు చేశారు. పోలింగ్ స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా జరిగేందుకు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఢిల్లీలో నిర్వహించిన సమావేశంలో 2,100 మంది ఎన్నికల పరిశీలకులు పాల్గొన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి ఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్ అధికారులు హాజరయ్యారు. ఎన్నికల నిర్వహణలో పరిశీలకులది క్రియాశీలక పాత్ర. అందుకే ఎన్నికల సంఘం నిబంధనలను పాటించే విధంగా స్పష్టమైన ఆదేశాలను కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చింది. పరిశీలకుల వాహనాలకు జీపీఎస్ సిస్టమ్ ఉండే విధంగా చర్యలు తీసుకోనున్నారు.ఎన్నికలపై ఫిర్యాదు కోసం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ, మెయిల్ నంబర్స్ కు తగిన ప్రచారం కల్పించాలని రాజీవ్ కుమార్ దిశానిర్దేశం చేశారు. ఎన్నికల పరిశీలకులందరూ ఫోన్, మెయిల్ కు అందుబాటులో ఉండాలని సూచించారు. ఎన్నికలు జరిగేటప్పుడు పోలింగ్ స్టేషన్లు పరిశీలించాలని ఆదేశించారు.వారం రోజుల్లోపు సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదలవుతుందని వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో చీఫ్ ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఢిల్లీలో ఈ సమావేశం నిర్వహించారని తెలుస్తోంది. ఇలా ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులను సన్నద్ధం చేస్తున్నారు. వారికి కీలక సూచనలు చేశారు. లోక్ సభ ఎన్నికలతోపాటు కొన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఆంధ్రప్రదేశ్ లో లోక్ సభ ఎన్నికలతోపాటు అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరగనున్నాయి. లోక్ సభ ఎన్నికల పలు విడతల్లో జరగనున్నాయి. ఎన్నికలు నోటిఫికేషన్ షెడ్యూల్ ప్రకటించిన రోజు నుంచి ఎన్నికల నిబంధనలు అమల్లోకి రానున్నాయి. ఎన్నికల ప్రక్రియ పూర్తికావడానికి దాదాపు రెండు నెలల సమయం పట్టే అవకాశం ఉంది.

## కూలిన తేజస్ యుద్ధ విమానం

### సురక్షితంగా బయటపడ్డ పైలట్

రాజస్థాన్,మార్చి12(ప్రజా మంటలు):
రాజస్థాన్ లో తేజస్ యుద్ధ విమానం కూలిపోయింది. జైసల్మేర్ లో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదం నుంచి పైలట్ మాత్రం సురక్షితంగా బయటపడ్డారని అధికారులు వెల్లడించారు. ఈ ఘటనపై ఎయిర్ ఫోర్స్ విచారణకు అధికారులు ఆదేశించారు. రాజస్థాన్ లో తేజస్ యుద్ధ విమాన శిక్షణ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. పోఖ్రాన్ ఫైరింగ్ రేంజ్ లో సైనిక విన్యాసాలు చేస్తున్నారు. భారత్ శక్తి పేరిట ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే ఈ ప్రమాదం చోటుచేసుకుంది. విమానం కూలిపోగానే మంటల చెలరేగాయి. దీంతో తేజస్ యుద్ధ విమానం పూర్తిగా దగ్ధమైంది.తేజస్ యుద్ధ విమానాలు ఇప్పటివరకు ఎలాంటి ప్రమాదాలకు లోనుకాలేదు. తొలిసారిగా ఈ ప్రమాదం జరిగిందని అధికారులు తెలిపారు. కారణాలపై ఆరా తీస్తున్నారు. పైలెట్ తప్పిదం వల్ల జరిగిందా? సాంకేతిక సమస్యలు తలెత్తాయా? ఇలాంటి వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు.

## చేవెళ్ల బీఆర్ఎస్ బరిలో కాసాని జ్ఞానేశ్వర్..!

### ఎంపీ అభ్యర్థులపై కేసీఆర్ కసరత్తు

హైదరాబాద్,మార్చి12(ప్రజా మంటలు):
సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎంపీ అభ్యర్థుల ఎంపికపై బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ కసరత్తు చేస్తున్నారు. ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ కు షాకులమీద షాకులు తగిలాయి. ఇప్పటికే చాలా మంది నేతలు కారు దిగిపోయారు. మరికొంత మంది గులాబీ పార్టీకి గుడ్ బై చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. జహీరాబాద్,పెద్దపల్లి, నాగర్ కర్నూల్ ఎంపీలు పార్టీని వీడారు. ఆ పార్టీకి ఎంపీ అభ్యర్థుల ఎంపిక కత్తిమీద సాములా మారింది. మరోవైపు చేవెళ్ల లోక్ సభ స్థానం పోటీ చేసేందుకు సిట్టింగ్ ఎంపీ రంజిత్ రెడ్డి ఆసక్తిగాలేరు. ఎన్నికల బరి నుంచి తప్పుకున్నారు. ఇక్కడ నుంచి ఎవరిని పోటీకి దించాలా అన్న అంశంపై కేసీఆర్ కసరత్తు చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు టీడీపీకి గుడ్ బై చెప్పి గులాబీ కండువా కప్పుకున్న కాసాని జ్ఞానేశ్వర్ పేరును చేవెళ్ల ఎంపీ స్థానానికి ఖరారు చేశారని వార్తలు వస్తున్నాయి. తాజాగా చేవెళ్ల, నల్గొండ, భువనగిరి నియోజకవర్గాలపై గులాబీ బాస్ కేసీఆర్ పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. చేవెళ్ల బరి నుంచి రంజిత్ రెడ్డి వ్యక్తిగత కారణాలతోనే తప్పుకున్నారని కేసీఆర్ చెప్పారని తెలుస్తోంది. ఆయన పార్టీ మారడంలేదని పార్టీ నేతలకు క్లారిటీ ఇచ్చారు. చేవెళ్ల లోకసభ స్థానంలో విజయంపై కేసీఆర్ ధీమాగా ఉన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ఆధారంగా చూసినా ఎంపీ సీటు గెలుస్తామన్నారు.ఉమ్మడి నల్గొండ జిల్లా నేతలతోనూ కేసీఆర్ చర్చలు జరిపారు. అయితే ఎంపీ టిక్కెట్ ఆశించిన గుత్తా సుఖేందర్ రెడ్డి తనయుడు అమిత్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొనకపోవడంపై చర్చ జరుగుతోంది. అమిత్ రెడ్డి ఇప్పటికే ఎంపీ టిక్కెట్ విషయంలో వెనక్కి తగ్గారు. టిక్కెట్లు ఆశిస్తున్న నేతల వివరాలను కేసీఆర్ పార్టీ నేతలను అడిగి తెలుసుకున్నారు. ఈ బాధ్యతను మాజీ మంత్రి జగదీశ్ రెడ్డికి అప్పగించారు.

## కాంగ్రెస్ రెండో జాబితా విడుదల

### 43 మంది అభ్యర్థులతో జాబితా ప్రకటన

న్యూఢిల్లీ,మార్చి12(ప్రజా మంటలు):
వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల రెండో జాబితాను కాంగ్రెస్ విడుదల చేసింది. సెకండ్ లిస్టులో 43 మంది అభ్యర్థులతో కూడిన జాబితాను ప్రకటించింది. తెలుగు రాష్ట్రాల్లో అభ్యర్థులను మాత్రం ప్రకటించలేదు. తొలి జాబితాలో తెలంగాణ నుంచి నలుగురు అభ్యర్థులనే ప్రకటించింది. ఈసారి మాత్రం రెండు రాష్ట్రాల ప్రస్తావన లేదు. ఇక మధ్యప్రదేశ్‌లో కమల్‌నాథ్‌కు కంచుకోట అయిన చింద్వారా నుంచి ఆయన కుమారుడు నకుల్‌నాథ్ పేరును ప్రకటించారు. కమల్‌నాథ్ కుమారుడికి వేరే స్థానం ప్రకటిస్తారని తొలుత వార్తలు వినిపించాయి. దీంతో సోమవారం కమల్‌నాథ్ ప్రెస్‌మీట్ పెట్టి క్లారిటీ ఇచ్చారు. మొత్తానికి కమల్‌నాథ్ కుమారుడికి సీటు ప్రకటించడంతో వదంతులకు ఫుల్ స్టాప్ పడింది. మొత్తం ఐదు రాష్ట్రాలకు సంబంధించి 43 మంది అభ్యర్థులను కాంగ్రెస్ ప్రకటించింది. అసోం, గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరాఖండ్ అభ్యర్థులను వెల్లడించింది. తొలి జాబితాలో 39 మందిని ప్రకటించగా.. సెకండ్ లిస్టులో మాత్రం 43 మందిని ప్రకటించింది. 43 మందిలో జనరల్ కేటగిరీకి చెందినవారు 10 మంది కాగా.. 13 మంది ఓబీసీలు, 10 మంది ఎస్సీ, 9 మంది ఎస్టీ, ఒకరు ముస్లిం మైనారిటీకి చెందినవారని కేసీ వేణుగోపాల్ వెల్లడించారు. అసోంలోని జోర్హాట్ నుంచి కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ పోటీ చేయనున్నారు. నకుల్ నాథ్ మధ్యప్రదేశ్‌లోని చింద్వారా నుంచి పోటీ చేయనున్నారు. రాహుల్ కస్వా రాజస్థాన్‌లోని చురు నుంచి, వైభవ్ గెహ్లాట్ రాజస్థాన్‌లోని జలోర్ నుంచి పోటీ చేయనున్నారు. మధ్యప్రదేశ్‌లోని భింద్ నుంచి ఫూల్‌సింగ్ బరయ్య పోటీ చేయనున్నారు. ఇక బీజేపీ సెకండ్ లిస్టు కూడా ఈ రాత్రికి విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. సోమవారం ప్రధాని మోడీ సమక్షంలో అభ్యర్థుల ఎంపికపై కసరత్తు పూర్తయింది. రెండో జాబితాలో 100 మందికి పైగా అభ్యర్థులను ప్రకటించే ఛాన్సుంది. ఈ జాబితాలో పలువురు కీలక నేతలు ఉన్నట్లు సమాచారం.

# బిజెపి గొంతులో పచ్చివెలక్కాయ ?

ఎన్నికల బాండ్ల వ్యవహారంలో సుప్రీం ధర్మాసనం ఇచ్చిన ఆదేశాలు రాజకీయ పార్టీల గొంతులో పచ్చివెలక్కాయ పడ్డట్లు అయ్యింది. వివరాలు వెల్లడించాలని ఎస్‌బిఐని ఆదేశించిన నేపథ్యంలో ఇప్పుడు ఏం జరుగుతుందో అని దేశమంతా ఆసక్తిగా చూస్తోంది. రాజకీయ పార్టీలకు ఎన్నికల బాండ్ల రూపంలో గుప్తనిధులను సమకూర్చిపెట్టే విధానానికి ఏకైక వ్యవహర్తగా, కర్తగా ఉన్న స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాకు సోమవారం సుప్రీంకోర్టుకు పెద్ద షాక్ ఇచ్చింది. ఎన్నికల బాండ్ల వివరాలను ఎన్నికల సంఘానికి అంద చేయాలని ఆదేశించింది. ఇది గుప్తంగా ఉంచాల్సిన అవసరం లేదని పేర్కొంది. దీనికి గడువు ఇవ్వాల్సిన అవసరం కూడా లేదని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. ఇది ఓరకంగా ప్రజాస్వామ్యంలో ఓ గట్టి నిర్ణయంగా చూడాలి. రాజకీయ పార్టీలు వివిధ వ్యాపారాఉల, వాణిజ్య వర్గాల నుంచి డబ్బులు పోగేసుకుని ఎన్నికల్లో కర్చు పెట్టి అధికారంలోకి రాగానే ఇష్టారీతిన వ్యవహరిస్తున్నాయి. రాజ్యాంగవ్యతిరేకం అంటూ ఫిబ్రవరి 14న ఆ విధానాన్ని కొట్టివేసి, వాటి అమ్మకాలను నిలిపివేసిన సుప్రీం కోర్టు, గత నాలుగేళ్ళలో అమ్మినబాండ్లు, వాటిని కొన్నవారి సమస్త సమాచారాన్ని ఎన్నికల సంఘానికి మార్చి 6వ తేదీలోగా బ్యాంక్ అందించాలనీ, ఈసీ ఆ వివరాలను మార్చి 13లోగా బహిర్గతపరచాలనీ ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ తీర్పు వెలువడిన మూడు వారాలకు, గడువుకు కేవలం రెండు రోజుల ముందు, ఈ పక్రియ అత్యంత సంక్లిష్టమైనదనీ జూన్ 30 వరకూ గడువు పెంచాలనీ సుప్రీంకోర్టుకు ఎస్‌బీఐ విన్నవించుకుంది. సార్వత్రిక ఎన్నికల్లోగా ఈ బాండ్ల సంగతి తేల్చి, గోప్యతను ఛేదించి, సమస్త వివరాలను ప్రజలకు అందించాలని సుప్రీంకోర్టు సంకల్పిస్తే, ఎస్‌బీఐ ఇప్పుడు ఆ సదాశయాన్ని వమ్ముచేయడానికి ప్రయత్నిస్తున్నది. కోర్టు ఆదేశాలకు కట్టుబడి ఉన్నానని అంటూనే ఎన్నికలు ముగిసేవరకూ రహస్యాన్ని దాచాలనుకుంటోంది. ఈ క్రమంలో ఇక లాభం లేదనుకున్న సుప్రీం వెంటనే వివరాలు సమర్పించాలని, గోప్యతకు ఆస్కారం లేదని కఠినంగానే ఆదేశించింది. వివరాలు వెల్లడించడానికి గడువు ఇవ్వాల్సిన




అవసరమేముందని సుప్రీం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ అన్నారు. సుప్రీం తీర్పును వమ్ము చేయకండి, అడ్డదారులు తొక్కకండి అని విపక్షపార్టీ నేతలతో సహా న్యాయకోవిదులు, మేధావులు అప్పట్లోనే ప్రభుత్వానికి విన్నవించుకున్నారు. మోదీ ప్రభుత్వం ఆర్డినెన్సుతో తీర్పును వమ్ముచేయ వచ్చునని కొందరు అనుమానించారు. ఇప్పుడు బ్యాంకును అడ్డుపెట్టుకొని మోదీ ప్రభుత్వం కొత్త కుట్రలకు తెరదీసిందన్న విమర్శలు బలంగా వినిపిం చాయి. ఎన్నికల బాండ్ల పథకం రాజ్యాంగ విరుద్ధమైనదని, ఏకపక్షంగా వుందని పేర్కొంటూ భారత అత్యున్నత న్యాయస్థానం ఆ పథకాన్ని రద్దు చేసింది. రాజకీయ అవినీతిని చట్టబద్ధం చేసేందుకే బిజెపి ఈ ఎన్నికల బాండ్ల పథకాన్ని రూపొందించిన వాస్తవాన్ని దృష్టిలో పెట్టుకుంటే ఈ తీర్పు మోడీ ప్రభుత్వానికి రుచించదు. తీర్పు అమలును దెబ్బ తీసేందుకు ఎస్‌బిఐ ద్వారా ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్న విమర్శలు ఉన్నాయి. 2019 ఏప్రిల్ నుండి కొనుగోలు చేసిన ఎన్నికల బాండ్ల వివరాలన్నింటినీ తప్పనిసరిగా బహిర్గతం చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. తాజా తీర్పు మేరకు ఈ నెల 15 కల్లా వెబ్‌సైట్లో పొందు పర్చాల్సి ఉంటుంది. బాండ్లను కొనుగోలు చేసిన వివరాలు, కొనుగోలు చేసిన వ్యక్తి పేరు, బాండ్ల విలువ వంటి వివరాలను అందచేయాలని కోరింది. ఆ వివరాలన్నింటినీ మార్చి 12కల్లా ఎన్నికల కమిషన్‌కు వెల్లడించాలని కోరింది. అయితే ఈ ఎన్నికల బాండ్ల లావాదేవీలకు సంబంధించిన వివరాలను వెల్లడించ దానికి మరికొంత సమయం కావాలంటూ ఎస్‌బిఐ మార్చి 4వ తేదీన సుప్రీంను ఆశ్రయించింది. జూన్ 30 వరకు గడువు కావాలని కోరింది. అంటే చెప్పిన పని పూర్తి చేయాలంటే ఎస్‌బిఐకి సుప్రీంకోర్టు ఇచ్చిన 21 రోజుల గడువుకు బదులుగా మరో 116 రోజులు కావాలని పేర్కొంది. అంటే లోక్‌సభ ఎన్నికలయ్యే వరకు ప్రజలు ఎన్నికల బాండ్ల వివరాలను తెలుసుకోకుండా చేయాలన్నదే దాని ఉద్దేశం. ఎస్‌బిఐ డిజిటలైజ్ చేయబడిన బ్రాంచిలో ఏ వ్యక్తి లేదా సంస్థ బాండ్‌ను కొనుగోలు చేసినా వెంటనే అది డిజిటల్‌గానే నమోదవుతుంది. బేరర్ బాండ్‌ను మరే ఇతర ఎస్‌బిఐ బ్రాంచీల్లోనైనా డిపాజిట్ చేయవచ్చు. దానికి కూడా డిజిటల్ రికార్డు వుంటుంది. అందువల్ల, ఎస్‌బిఐ కేవలం కుంటి సాకులు, బూటకపు కారణాలు చెప్పిందన్న విషయం స్పష్టమవుతోంది. దీంతో సుప్రీం గడువుకు ముందే గట్టి హెచ్చరిక చేసింది. దీనిని బయట పెట్టాల్సిందేనని పేర్కొంది. వివరాలు వెల్లడించాల్సిందేనని అటు ఎస్‌బిఐ తో పాటు, ఇసికి కూడా ఆదేశాలు ఇచ్చింది. ఇది ఓ రకంగా పాలక బిజెపికి మింగుడు పడని వ్యవహారంగా చూడాలి. ఇప్పటివరకు జారీ చేసిన, ఉపయోగించుకున్న ఎన్నికల బాండ్ల వివరాలు ప్రచురితం కాకుండా అడ్డుకోవడానికి మోడీ ప్రభుత్వానికి, పాలక బిజెపికి అనేక కారణాలు వున్నాయి. పైగా పరస్పరం ఇచ్చి పుచ్చుకునేందుకు వెసులుబాటు కల్పించేలా ఈ పథకాన్ని రూపొందించారంటూ కోర్టే స్వయంగా వ్యాఖ్యానించింది. బిజెపి అందుకున్న ఎన్నికల బాండ్ల వివరాలను ప్రచురించడం వల్ల బహిర్గతమయ్యే కోణం మరొకటి వుంటుంది. గత ఐదు ఆర్థిక సంవత్సరాల్లో బిజెపికి దాదాపు రూ.335 కోట్లు కార్పొరేట్ విరాళంగా ఇచ్చిన కంపెనీలు కనీసం 30 వున్నాయని ఓ అధ్యయనం వెల్లడించింది. ఒకసారి ఎన్నికల బాండ్ల వివరాలు బయటకు వస్తే, ముడుపులు తీసుకుని అవినీతికి పాల్పడినందుకు ప్రతిగా ఏమిచ్చారో నిర్ధారణ అవుతుంది. కేంద్ర దర్యాప్తు సంస్థల బలవంతపు చర్యలు, బ్లాక్‌మెయిలింగ్ ఎత్తుగడల ద్వారా నిధులు ఎలా వసూలు చేస్తున్నారో తెలిసి పోతుంది. దేశాన్ని డిజిటల్ ఇండియాగా మార్చేసిన తరువాత కూడా ఈ కాస్తంత సమాచారానికే నెలలకొద్దీ సమయం అడుగుతుండడం అనుమానాలను రేకెత్తిస్తోంది. దశాబ్దాల క్రితమే బ్యాంకులు రాతకోతలు వదిలేసి, కంప్యూటర్ల వాడకం ఆరంభిస్తే, డిజిటల్ లావాదేవీల్లో అగ్రస్థానంలో ఉన్న ఓ అతిపెద్ద బ్యాంకు ఎన్నికల బాండ్ల లావాదేవీలకు మాత్రం కాగితాలనే వాడటం ఆశ్చర్యం. మొత్తంగా సుప్రీం ధర్మాసనం తాజా ఆదేవాలతో ఇక వివరాలు వెల్లడించక తప్పదు. తెలుసుకునే హక్కు కూడా దేశప్రజలకు ఉంది.


# బిఆర్ఎస్ పార్టీకి గడ్డు కాలం

### ఒక్కొక్కరే పార్టీ వీడుతున్న వైనం

### బెడిసికొడుతున్న అధిష్టానం బుజ్జగింపులు

### ఎంపీ ఎన్నికలకు ముందే భారీ ఎదురుదెబ్బలు

**వరంగల్, మార్చి 12 (ప్రజామంటలు):** మేమెవ్వరినీ కాంగ్రెస్‌లో చేర్చుకోం అని బయటకు చెబుతున్నా.. లోపాయకారిగా జరగాల్సిన పనులు జరుగుతున్నాయి. వరంగల్ కార్పోరేషన్ మెల్లగా కదులుతోంది. ఇప్పటికే మేయర్ గుండుసుధారాణి కాంగ్రెస్‌తో టచ్‌లో ఉన్నట్లు సమాచారం. కార్పోరేటర్లు కూడా అదేదారిలో ఉన్నారు. ఈ క్రమంలో బిఆర్ఎస్ నేతలు కూడా మెల్లగా అధికార కాంగ్రెస్‌లోకి క్యూకట్టేస్తున్నారు. అధికారంలో ఉన్న పార్టీలో ఉండడం అలవాటు చేసుకున్న నేతలు మెల్లగా జంప్ చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. ఈ క్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో కారు పార్టీ ఖాళీ అవుతోంది. జిల్లాలో కీలక నేతలంతా ఒక్కొక్కరుగా గులాబీ గూటిన వదిలేస్తున్నారు. ఇప్పటికే గ్రేటర్ వరంగల్ పరిధిలోని కార్పొరేటర్లు చాలామంది కాంగ్రెస్‌లో చేరారు. మేయర్ కూడా అదేదారిలో ఉన్నారు. ఇదిలా ఉంటే ఇన్నిరోజులు పార్టీలో తగిన గుర్తింపు లేదంటూ.. సీనియర్ నాయకులు కూడా కారు దిగిపోతున్నారు. కీలక నేతలు పార్టీ వీడటంతో గ్రామ స్థాయిలో కూడా వారి అనుచరులు కాంగ్రెస్‌లో చేరుతున్నారు. గత ఎన్నికల్లో కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్ రెడ్డిలు మాత్రమే గెలుపొవదారు. ఎవరైనా ఇతర పార్టీల్లోకి వెళ్తున్నట్టు సమాచారం అందగానే వెంటనే నియోజకవర్గాల్లోని కొందరు లీడర్లు హైకమాండ్ ఆదేశాలతో రంగంలోకి దింపి, బుజ్జగించే



పనిలో పెడుతున్నారు. పార్టీని వీడొద్దంటూ ఏదోరకంగా నచ్చజెప్పే ప్రయత్నం చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 12 స్థానాల్లో 10 సీట్లు కాంగ్రెస్ కైవసం చేసుకోగా.. బీఆర్ఎస్ కేవలం రెండు స్థానాలకు పరిమితమైంది. అధికారం కోల్పోవడంతో ఆ పార్టీలో తమకు గుర్తింపు లేదని భావిస్తున నేతలు కాంగ్రెస్‌లో చేరేందుకు క్యూ కడుతున్నారు. తొలుత మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య పార్టీకి గుడ్ బై చెప్పారు. ఆ తరువాత వెంటనే కాంగ్రెస్ లో చేరేందుకు ప్రయత్నాలు చేశారు. అలాగే వరంగల్ మేయర్ గుండు సుధారాణి కూడా హస్తం పార్టీలో చేరేందుకు సిద్ధమైనా అనివార్య కారణాల ఇంతవరకు వారిద్దరూ పార్టీలో చేరలేదు. ఇదిలాఉంటే తాజాగా ఉమ్మడి వరంగల్ డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్? రావు, ఆయన సతీమణి ఐనవోలు ఎంపీపీ మధుమతితో కలిసి పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. వీరితో పాటు గ్రేటర్ వరంగల్‌కు చెందిన కొంతమంది కార్పొరేటర్లు, ఉమ్మడి జిల్లాలోని మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కొందరు ఎంపీపీలు, జడ్పీటీసీలు ఇప్పటికే కాంగ్రెస్ లో చేరగా.. మరికొంతమంది అదేబాటలో ఉన్నారు. బీఆర్?ఎస్ నుంచి వరంగల్ ఎంపీ టికెట్ ఆశించిన వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్.. ఆ పార్టీపై క్షేత్రస్థాయిలో వ్యతిరేకత ఎక్కువగా ఉండటంతో బీజేపీ నుంచి టికెట్ ప్రయత్నాలు చేశారు. రెండ్రోజుల కిందట మాజీ ఎంపీ సీతారాం నాయక్ కూడా బీజేపీలో చేరారు. ఇక యువ నాయకుడు, దివంగత మాజీ మంత్రి దాస్యం ప్రణయ్ భాస్కర్ తనయుడు, 60వ డివిజన్ కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్.. తన బాబాయ్ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ తీరుపై అసంతృప్తితో పార్టీని వీడారు. బీజేపీలో చేరి పార్టీ నేతలకు షాక్ ఇచ్చారు. నియోజకవర్గానికి చెందిన యువ నేత కావడం, అందులోనూ దాస్యం ఫ్యామిలీకి చెందిన వ్యక్తి కావడంతో అభినవ్ బీజేపీలో చేరడం హాట్ టాపిక్ గా మారింది. జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయిలోనూ క్యాడర్ చేజారుతుండటంతో బిఆర్ఎస్ హైకమాండ్ బుజ్జగింపులు చేస్తోంది. కీలక నేతలెవరైనా పార్టీ మారేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టిన విషయం తెలియగానే నియోజకవర్గం లోని ముఖ్య నేతలను బుజ్జగింపులకు పంపుతున్నారు. తాజాగా వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ ప్రధాని మోదీ సమక్షంలో బీజేపీలో చేరేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోగా.. వెంటనే స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితో పాటు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యను రంగంలోకి దించారు. అరూరిని పార్టీ మారకుండా బుజ్జగించే ప్రయత్నం చేశారు. దీంతో తాత్కాలికంగా ఇది వాయిదా పడింది. దీంతోనే తాను పార్టీ మారడం లేదంటూ అరూరి వీడియో రిలీజ్ చేసారు.

## పార్టీలకు అనుగుణంగా వాహనాలు

### వడివడిగా తయారవుతున్న ప్రచార రథాలు

### పార్టీలకు అనుగుణంగా రథాలు సిద్ధం



**చెన్నై, మార్చి 12 (ప్రజామంటలు):** లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తుండటంతో రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీ నాయకులంతా ప్రచారానికి సిద్ధమవుతున్నారు. ఈ నాయకుల కోసం వాణిజ్య నగరమైన కోయంబత్తూరులో సకల సదుపాయాలతో హైటెక్ ప్రచార వాహనాలు తయారవుతున్నాయి. ఏ పార్టీకి అనుగుణంగా వాహనాలను సిద్ధం చేసే పనిలో కంట్రాక్టర్లు బిజీగా ఉన్నారు. కోయంబత్తూరులోని ఓ ప్రైవేటు సంస్థ ప్రధాన పార్టీల నాయకుల కోసం ప్రచార వాహనాల తయారీ కాంట్రాక్టును పొంది వాటిని ముమ్మరంగా తయారు చేస్తోంది. ఆయా పార్టీల నేతల సూచనలు, సలహాల మేరకు వాహనాలు రూపుదిద్దుకుంటున్నాయి. ఈ సంస్థ గతంలో రాజీవ్‌గాంధీ, కరుణానిధి, జయలలిత, డీఎండీకే చీఫ్ విజయకాంత్, కేరళ సీఎం కరుణాకరన్ తదితర నాయకుల కోసం ప్రచార వాహనాలను రూపొందించింది. ప్రస్తుతం లోక్‌సభ ఎన్నికల సమీపిస్తుండటంతో ఆ సంస్థ పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖుల కోసం ప్రచార వాహనాలను తయారు చేస్తోంది. ఐదు దశాబ్దాలకు పైగా ఈ సంస్థ ప్రచార వాహనాలను తయారు చేస్తోందని వారు చెప్పారు. రాష్ట్రంలో రాజకీయ నేతలు, ప్రముఖులకు తమ సంస్థ 95 శాతం దాకా ప్రచార వాహనాలను తయారు చేసిందన్నారు. రాష్ట్రంలోని నాయకులే కాకుండా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ రాష్ట్రాలకు చెందిన నాయకుల కోసం ప్రచార వాహనాలు తయారు చేస్తున్నామని వివరించారు. రాజకీయ నాయకుల అవసరాలకు తగినట్టు ప్రచార వాహనాలు తయారు చేసి అందిస్తున్నామని చెప్పారు. తమ ఇళ్లలో ఉన్నట్లు ప్రచార వాహనంలో సదుపాయాలు ఉండేటట్లు తయారు చేయమని కోరుతున్నారని చెప్పారు. అందుకు తగినట్టే సోఫా, టాయ్‌లెట్, ఎల్ఈడీ లైట్లు, ఏసి తదితర సదుపాయాలతో ప్రచార వాహనాలను డెలివరీ చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం నాయకులంతా కొత్త సాంకేతిక పద్ధతులతో కూడిన ప్రచార వాహనాలను ఇష్టపడుతున్నారని, ఆ ప్రకారం చుట్టూ తిరిగే కుర్చీ, మీట నొక్కగానే ప్రచార వాహనంపై తెరచుకునే విశాలమైన పైకప్పు, ప్రచారవాహనం లోపల నుంచి పైకి వెళ్లేలా వెడల్పయిన మెట్లు, తమకు ఇరువైపులా సెక్యూరిటీ గార్డులు నిలిచేందుకు ఏర్పాట్లు, వాహనం చుట్టూ గుమికూడే ప్రజలను చూడగలిగేలా 360 డిగ్రీల కోణంలో తిరిగే సీసీ కెమెరాల సదుపాయంతో తయారు చేసు కుంటు న్నారని పేర్కొన్నారు. దీంతో ఇలాంటి అధునాతన వాహనాల కోసం డిమాండ్ పెరిగింది. ప్రధానంగా అధికార డిఎంకె కూడా వాహనాలను సిద్ధం చేస్తోందని సమాచారం. బిజెపి కూడా పోటీలో ఉంది.

## ఉద్యోగ ప్రకటనతో కోచింగ్ సెంటర్లకు డిమాండ్

### అప్పుడే ఉద్యోగాల కోసం యువత కుస్తీ

### ఖాళీల ఆధారంగా యువత ప్రయత్నాలు

**హైదరాబాద్,మార్చి12 (ప్రజామంటలు):** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు చేపట్టడంతో మళ్లీ కోచింగ్ సెంటర్ల వద్ద హడావిడి మొదలయ్యింది. డిఎస్సీతో పాటు, గ్రూప్ పరీక్షలకు షెడ్యూల్ విడుదల కావడంతో వీరిలో చాలా మందికి ఉపాధి దక్కే అవకాశం ఉంది. ప్రభుత్వ ఉద్యోగాల నియామకానికి నోటిఫికేషన్‌లు వేయాలని నిరుద్యోగ యువతి, యువకులు కోరుతున్న వేళ కాంగ్రెస్ ప్రభుత్వం మెగా డిఎస్సీ ప్రకటించింది. అలాగే గ్రూప్ పరీక్షలు చేపట్టింది. ఈ నేపథ్యంలో నిరుద్యోగ యువత సర్కారు కొలువుల కోసం ఇప్పటి నుంచే కుస్తీ పడుతున్నారు. గ్రంథాలయాలు నిరుద్యోగ యువతతో నిండిపోతున్నాయి. మరికొందరు కోచింగ్ సెంటర్ల బాట పడుతున్నారు. ఉపాధి కోసం వేల మంది యువత ఎదురు చూస్తోంది. గత పది సంవత్సరాలుగా ప్రభుత్వపరంగా ఎలాంటి ఉద్యోగుల భర్తీ నోటిఫికేషన్ వెలువడక పోవడంతో ఉపాధి కోసం జిల్లాల్లో వేల మంది యువతి, యువకులు ఎదురుచూస్తున్నారు. బీఈడీ, డీఎడ్ చేసిన అభ్యర్థులకు యేటా రెండు సార్లు టెట్ నిర్వహించాలి. కానీ కొన్నేళ్లుగా అది జరగడం లేదు. దీంతో ఉపాధ్యాయ వృత్తి కోర్సు చేసిన అభ్యర్థులు చాలా మంది ప్రైవేట్ పాఠశాలలో చదువులు చెప్పే అవకాశాన్ని కోల్పోయారు. పలు ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఉద్యోగాలు కోల్పోయారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి ప్రకటన చేయడంతో జిల్లాలో నిరుద్యోగులు అప్పుడే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. జిల్లాలో శాఖల వారీగా ఎన్ని ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్న పోస్టులను సైతం ప్రభుత్వం విడుదల చేసింది. దీంతో జిల్లాలోని నిరుద్యోగ యువతలో ఆశలు చిగురి స్తున్నాయి. ఇవేకాకుండా మరికొన్ని శాఖల్లోనూ వందల సంఖ్యలో పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ఆయా శాఖల అధికారులు చెబుతున్నారు. ప్రధానంగా విద్య, వైద్యశాఖలతో పాటు పోలీసుశాఖలో ఎక్కువగా పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ఉద్యోగాల నియామకంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయో పరిమితిని కూడా పెంచుతూ ప్రకటించడంతో నిరుద్యోగుల్లో మరింత ఆశలను రేకెత్తిస్తోంది. ఇవే కాకుండా మరికొన్ని పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ఆయా శాఖల అధికారులు చెబుతున్నారు. ప్రధానంగా విద్యాశాఖలో ఎక్కువగా పోస్టులు ఖాళీగా ఉన్నట్లు అధికారుల నివేదికలో తేలింది. మరో 21 ప్రభుత్వ శాఖల్లో వెయ్యికి పైగా ఉద్యోగ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ఆయా శాఖల అధికారులు పేర్కొంటున్నారు.

# రంజాన్ మాసం ప్రారంభం

### కఠిన ఉపవాస దీక్షలకు విశేషం

**హైదరాబాద్, మార్చి 12 (ప్రజామంటలు):** నెలవంక దర్శనంతో రంజాన్ మాసం ప్రారంభమైంది. మంగళవారం నుండి నెలరోజులపాటు ముస్లింలు రంజాన్ ఉపవాస దీక్షలు చేస్తారు. అత్యంత కఠినమైన దీక్షలతో ఉపవాసం చేయడం ఈ మాసం విశేషంగా చెప్పుకోవాలి. ఉపవాస దీక్షలో ఉన్నవారు ఎలాంటి ఆహారం తీసుకోరు. వేకువజాము నుంచి సాయంత్రి వరకు పచ్చిగంగ కూడా ముట్టరు. తరవాత ఉపవాసం విడుస్తారు. ఇలా నెలరోజులపాటు ఉపవాసదీక్ష చేయడం ముస్లిల పవిత్ర కర్తవ్యంగా భావిస్తారు. పవిత్రత అన్నది ప్రతి మతంలోనూ ఉంటుంది. ఆచార వ్యవహారాలు కూడా ఓ క్రమపద్ధతిలో మనిషిని నిలబెడుతాయి. ఇందుకు ముస్లింల ఉపావాసలు సాగించే రంజాన్ ప్రత్యక్ష ఉదాహరణ. ఓ నియమబద్ధమైన జీవితానికి ఇది తార్కారణంగా నిలుస్తుంది. ఈ నెలరోజుల కఠిన ఉపవాసంలో అనుసరించిన సన్మార్గాన్ని యేడాదంతా కొనసాగించాలని మహ్మద్ ప్రవక్త ఆదేశం. అల్లాహ్‌తో మన సంబంధాలు మరింత దృఢం చేసుకొనే అవకాశాన్ని రంజాన్ అందించింది. అల్లాహ్‌ను మన్నింపు కోరుకోవడానికీ, మనం ఎలాంటి స్థితిలో ఉన్నామో విశ్లేషించుకోవడానికీ, మన జీవిత లక్ష్యం, మన జీవిత గమ్యం గురించి ఆలోచించడానికీ, దైవాదేశాల ప్రకారం మన జీవితాల్ని చక్కదిద్దుకోవడానికీ అవసరమైన అవకాశాన్ని రంజాన్ మాసం కల్పించింది. ఆ అవకాశాన్ని మనం ఎంతవరకూ ఉపయోగించుకున్నామన్నది ఆలోచించుకోవడానికి ఈ నెల రోజులు ప్రతి ఒక్కరూ దీనిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా భగవంతుడి ఆదేశాలను పాటిస్తారు. రంజాన్ మాసం సందర్భంగా నెలరోజులు ప్రతి ఒక్కరూ దీనిని పవిత్ర కార్యంగా అల్లాహ్ కోసం నియమ నిబంధనలతో పాటించడం బహుశా అరుదైన విశేషమైన ప్రక్రియగా చూడాలి. ఇందులో ఆరోగ్య సూత్రాలూ ఇమిడి ఉన్నాయి. భగవంతుడిపై ప్రేమా ఉంది. కఠిన ఆచారమూ ఉంది. రోజా మనలో ఉన్న మాలిన్యాన్ని కడిగేయడానికి ప్రయత్నిస్తుంది. చెడుకు దూరం చేసి.. సత్ప్రవర్తనవైపు నడిపిస్తుంది. ఖురాన్‌లో రోజా అంటే ఉపవాసం ప్రాధాన్యాన్ని అల్లాహ్ వెల్లడించారు. దీని ప్రకారం ప్రతి ముస్లిం తప్పక ఉపవాసం పాటించాల్సిందే. పేద వారి ఆకలి ఎలా ఉంటుందో తెలియజేయడమే దీని పరమార్థం. ఉపవాస నియమాలు ఎలా ఉంటాయంటే.. వేకువజామున 4 గంటల లోపు (సహర్) భోజనాది కార్యక్రమాలు పూర్తిచేయాలి. మళ్లీ



సాయంత్రం 6.30 వరకు (ఇఫ్తార్) వరకు ఎటువంటి ఆహారం, నీరు తీసుకోకూడదు. లాలాజలం కూడా మింగకూడదు. రోజూ సుమారు 14 గంటల వరకు ఈ ఉపవాస దీక్ష ఉంటుంది. సహర్ తో మొదలై ఇఫ్తార్‌తో రోజా ముగుస్తుంది. రోజాలకు సహర్, ఇఫ్తార్‌లు ప్రాణప్రదం. ముస్లింలు ఉపవాసం పాటించడానికి ముందు తెల్లవారుజామున భుజించడాన్ని సహర్ అంటారు. ఫజర్ నమాజ్‌కు ముందే లేచి తినడం వల్ల రోజంతా ఉత్సాహంగా గడపవచ్చు. దైవారాధనలు, ఖురాన్ పారాయణం చురుగ్గా చేసుకో వచ్చు. ఇదే సహర్‌లో ఉన్న శుభం. అల్లాహ్ అనుమతించిన వేళలో ఆహారం తీసుకోవడం ద్వారా.. ఉపవాసం పాటించాలన్న దైవాజ్ఞను నిర్వర్తించగలిగే శక్తి వస్తుంది. సాధారణంగా అంత తెల్లవారుజామున ఆహారం తీసుకోవాలని అనిపించదు. కానీ, సహర్ భుజించకపోతే నిస్సత్తువ ఆవహిస్తుంది. దైవారాధనలో ఏకాగ్రత సడలుతుంది. ఉపవాసం అంటే శరీరాన్ని కృశింపజేసుకోవడం కాదు. దైవంపై మనసు నిలపడం అని గ్రహించాలి. అందుకే సహర్ భుజించి సాయంత్రం వరకు దైవారాధనలో కాలం గడపాలి. బాలింతలకు, ప్రయాణంలో ఉన్నవారికి, రోగగ్రస్థులకు ఈ ఉపవాసం నుంచి మినహాయింపు ఉంటుంది. అయితే బాలింతలు, ప్రయాణంలో ఉన్నవారు ఆ తర్వాత వీటిని ఆచరించాల్సి ఉంటుంది. ఉపవాసం ఉన్న వ్యక్తి చెడుతలంపులకు దూరంగా ఉండాలి. అబద్ధాలు చెప్పకూడదు. ఘర్షణలకు దిగకూడదు. ఎవరైనా ఘర్షణకు దిగినా.. నేను ఉపవాసంలో ఉన్నానంటూ చెప్పుకుని తప్పుకోవాలి.

## ఆధార్ ఉచిత అప్‌డేట్ నమోదు

### గడువు మరో 3 నెలలు పొడిగింపు

**న్యూఢిల్లీ,మార్చి12 (ప్రజామంటలు):** ఆధార్ వివరాలను ఉచితంగా అప్‌డేట్ చేసుకునేందుకు కేంద్రం ఇచ్చిన గడువు మార్చి 14తో ముగియనుండడం తో 'భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ' కీలక నిర్ణయం తీసుకుంది. ఆధార్ ఉచిత అప్‌డేట్‌కు మరో మూడు నెలలు గడువు ఇస్తున్నట్టు వెల్లడించింది. ఈ మేరకు ఉడాయ్ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. దీంతో జూన్ 14 వరకు ఉచితంగా ఆధార్‌లో మార్పులు చేసుకోవచ్చు. తొలుత 2023 మార్చి15 వరకు ఉన్న గడువును డిసెంబరు 14 వరకు పొడిగించింది. తర్వాత 2024 మార్చి 14 వరకు అప్‌డేట్ చేసుకునేందుకు అవకాశం కల్పించింది. తాజాగా మరోసారి గడువు తేదీని పొడిగించింది. ఆధార్ అప్‌డేట్ కోసం ప్రజల నుంచి విశేష స్పందన వస్తుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉడాయ్ ఓ ప్రకటనలో పేర్కొంది. ఆధార్ తీసుకుని పదేళ్లు పూర్తయిన వారు తమ డెమోగ్రఫిక్ వివరాలు అప్‌డేట్ చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం ఉడాయ్ వెబ్‌సైట్‌లోకి లాగిన్ అయ్యి లేటెస్ట్ గుర్తింపు కార్డు, అడ్రస్ వివరాలను సబ్మిట్ చేయాలి. రేషన్ కార్డు, ఓటర్ ఐడీ, కిసాన్ ఫొటో పాస్‌బుక్, పాస్‌పోర్ట్ వంటివి గుర్తింపు, చిరునామా రెండింటికీ ధ్రువీకరణ పత్రాలుగా వినియోగించుకోవచ్చు. టీసీ, మార్క్‌షీట్, పాన్/ఇ-ప్యాన్, డ్రైవింగ్ లైసెన్స్ వంటివి గుర్తింపు ధ్రువీకరణ పత్రంగా ఉపయోగపడతాయని తెలిపింది. విద్యుత్, నీటి, గ్యాస్, టెలిఫోన్ బిల్లులను చిరునామా ధ్రువీకరణ పత్రంగా వినియోగించ్చుకోవచ్చని ఉడాయ్ పేర్కొంది. ఉచిత సేవలు 'మై ఆధార్' పోర్టల్ ద్వారా మాత్రమే ఉంటాయని తెలిపింది.

# జగిత్యాల మున్నూరు కాపు ఫంక్షన్ హాల్ నిర్మాణం కోసం రు. 20 లక్షల కేటాయింపు

ప్రొసీడింగ్స్ పత్రాలు అందజేసిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి
వ్యక్తిగతంగా లక్ష రూపాయల చెక్కు అందజేత
దేశానికి అన్నం పెట్టే రైతన్నకు అండగా నిలవడం అందరి బాధ్యత..
కనీస మద్దతు ధరకు చట్టబద్దత కల్పించకుండా
బిజెపి కి ఓటు అడిగే నైతిక హక్కు లేదు
రైతు బిడ్డగా నాలుగు దశాబ్దాలుగా
మున్నూరు కాపులు ఆదరిస్తున్నారు..
జీవన్ రెడ్డి వెంట నడుస్తామని మున్నూరు కాపుల హామీ



**జగిత్యాల మార్చ్ 12 (ప్రజామంటలు):**
జగిత్యాల రూరల్ మండలం తిప్పన్న పేట గ్రామంలోని జగిత్యాల రామాంజనేయ మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న కళ్యాణ మంటపాన్ని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సందర్శించారు.
జగిత్యాల రామాంజనేయ మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఫంక్షన్ హాల్ నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కు మున్నూరు కాపు సంఘం నాయకుల విన్నపం మేరకు, నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చి, రు.20 లక్షల నిధులు కేటాయించారు. జగిత్యాల రూరల్ మండలం తిప్పన్న పేట లోని ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి రు.20 లక్షల విలువైన ప్రొసీడింగ్స్ అందజేశారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కళ్యాణ మంటపం నిర్మాణం కోసం వ్యక్తిగతంగా రు.1 లక్ష చెక్కు అందజేశారు. అనంతరం మున్నూరు కాపు నాయకులు మాట్లాడుతూ.... జీవన్ రెడ్డి ని పార్లమెంట్ కు పంపితే జగిత్యాల నుండి అదిలాబాద్ వరకు రైల్వే లైన్ వేయిస్తారని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో జీవన్ రెడ్డికి మద్దతు ఇవ్వడం తోపాటు, గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేసే నిరుపేదల పక్షపాతి జీవన్ రెడ్డి అని కొనియాడారు. కార్యకర్తలను కడుపులో పెట్టుకొని, కంటికి రెప్పలా కాపాడే జీవన్ రెడ్డి వెంట మున్నూరు కాపు కులస్థులందరం వెంట నడుస్తామని భరోసా నిచ్చారు.
ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ.... మున్నూరు కాపుల సమష్టి ఐక్యత కోసం ఫంక్షన్ హాల్ నిర్మాణం చేపట్టడాన్ని అభినందించారు. కళ్యాణ మంటపం నిర్మాణం పూర్తి చేసేందుకు ఎన్ని నిధులు అయిన మంజూరు చేస్తామని భరోసానిచ్చారు. దేశానికి అన్నం పెట్టే రైతు బావులపై ఆధారపడి వ్యవసాయం చేసే రైతులకు 2004 లో వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ఉచిత విద్యుత్ అందించారు. రైతులు పండించిన పంటకు మద్దతు ధర కల్పించేందుకు గ్రామ గ్రామాన కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, రైతుల్లో ఆత్మ స్థైర్యం నింపారు. రైతులకు చేసిన సేవలకు వై.ఎస్. రాజశేఖర రెడ్డిని తరతరాలుగా గుర్తు ఉంచుకుంటారు. కనీస మద్దతు ధర అమలు చేస్తేనే రైతులకు న్యాయం జరుగుతుంది. కనీస మద్దతు ధర కు చట్ట బద్దత కల్పిస్తేనే రైతులకు గిట్టుబాటు అవుతుంది. ఢిల్లీ సరిహద్దుల్లో కనీస మద్దతు ధర కు చట్ట బద్దత కల్పించాలని రైతులు తరబడి పోరాటం చేస్తున్నారు. దేశంలో ప్రధాన ఉపాధి, ఉత్పత్తి రంగం వ్యవసాయం అను పునరుద్ఘాటించారు. వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేసి, పారిశ్రామికంగా ఎంత కృషి చేసినా వృథాయే అని అన్నారు. కనీస మద్దతు ధరకు చట్ట బద్దత కల్పించక పోతే రైతులను ఓటు అడిగే నైతిక హక్కు లేదు. గ్రామీణ వ్యవసాయ ఉపాధి కూలీలకు ఉపాధి కల్పించేందుకు సోనియా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ప్రవేశ పెట్టారు. తెల్ల రేషన్ కార్డు అవసరం లేకుండా ప్రతి ఒక్కరూ ఉపాధి పొంది, లబ్ది పొందే ఏకైక పథకం జాతీయ ఉపాధి హామీ పథకం. గ్రామాల అభివృద్ధికి ఉపాధి హామీ పథకం వరం లాంటిది. వ్యవసాయానికి ఉపాధి హామీ పథకం అనుబంధం చేస్తే రైతులకు మరింత మేలు జరుగుతుంది. కాంగ్రెస్ పార్టీ ఉపాధి హామీ పథకాన్ని మరింత పటిష్టం చేసేలా, వ్యవసాయానికి అనుబంధం చేసేలా కృషి చేస్తామన్నారు. తాను నిజమైన రైతు బిడ్డననీ, స్వయంగా వ్యవసాయం చేస్తున్నానని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. నాలుగు దశాబ్దాలుగా రాజకీయాలకు అతీతంగా వ్యవసాయ కుటుంబాలు అండగా తనకు రాజకీయంగా అండగా నిలిచాయనీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బండారి రాజ్ కుమార్ , ఉపాధ్యక్షులు దీటి అంజయ్య పటేల్, సిరిపురం రాజేశం, కోశాధికారి అంగలి రాజన్న, ములాసపు రాజన్న బారతపు లింగా రెడ్డి, ముస్కే శ్రీనివాస్, మాసం రమేష్, రాష్ట్ర నాయకులు వొడ్నాల రాజశేఖర్, చిట్ల అంజన్న, పుప్పాల అశోక్, అడ్వకేట్స్ గోవిందుల రాజన్న, రాచకొండ రామన్న, , కొలగాని మధుసూదన్,చీటి లక్ష్మీ నారాయణ, చెవుల గంగన్న, చిట్ల రవీందర్, జంగిలి రవి,ఆకుల నాగరాజు,గంగం రెడ్డి,బొల్లోజి అరుణ్ కుమార్, ముద్దం నాగరాజు, గంగం స్వామి, జంగిలి చంద్రమౌళి, కూసరి మల్లయ్య, శీలం రమణ, జంగిలి రాజమౌళి, పుప్పాల గంగాధర్, ముద్దం రాజిరెడ్డి, ములాసపు మల్లేశం, పిట్ట రాజన్న, సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఉగాది కవితల పోటీ

**మెట్ పల్లి మార్చ్ 12 (ప్రజామంటలు):**
శ్రీ క్రోధి నామ ఉగాది పండుగ సందర్భంగా జిల్లా స్థాయి ఉగాది కవితల పోటీ నిర్వహిస్తున్నట్టు ఉగాది ఉత్సవ కమిటి అధ్యక్షుడు రాంపల్లి రఘుపతి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ%"%. సామాజిక రచయితల సంఘం మరియు మెట్ పల్లి న్యూస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇట్టి ఉగాది కవితల పోటీలో జిల్లా రచయితలు, కవులు ఏదేని అంశంపై 20 పంక్తులకు మించకుండా వ్రాసి, 8801800222, 9014354283 అన్న నెంబర్లకు వాట్సాప్ పంపాలన్నారు. విజేతలు అయిన కవులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు ఉత్తమ కవులకు ఏప్రిల్ 9న మెట్ పల్లి లో జరిగే ఉగాది ఉత్సవాల కార్యక్రమంలో సన్మానం ఉంటుందన్నారు. కవులు తమ కవితల్ని మార్చి 30 వ తేదీ లోపల పంపాలని సూచించారు. ఈ సమావేశంలో సామాజిక రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు పసునూరి శ్రీనివాస్, మెట్ పల్లి న్యూస్ పబ్లిషర్ బొడ్డు సుధాకర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడికి సన్మానం



**ఇబ్రహీంపట్నం మార్చ్ 12 (ప్రజామంటలు):**
ఇబ్రహీంపట్నం మండలం కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడిగా ఎన్నికైన నాంపెల్లి వెంకటాద్రి ని వేములకుర్తి గ్రామంలోని శ్రీ సితరామ బలఅంజనేయస్వామి ఆలయంలో మంగళవారం విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో సన్మణ కార్యక్రమం నిర్వహించి వెంకటాద్రి ని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు బెజ్జారపు శ్రీకాంత్, కోటగిరి వెంకటస్వామి, బెజ్జరపు శ్రీనివాస్, కోటగిరి శ్రీనివాస్, కోటగిరి అశోక్, కనపర్తి సురేష్, కనపర్తి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సజావుగా పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు

# అధికార యంత్రాంగం సిద్ధం కావాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ - ఓటర్ టర్న్ ఔట్ పెరిగేలా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలి



**జగిత్యాల మార్చ్ 12 (ప్రజామంటలు):**
పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ సన్నద్ధత పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి రాబోయే పార్లమెంట్ ఎన్నికలను ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం సజావుగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సన్నద్ధం కావాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. స్వీప్ కార్యక్రమాల నిర్వహణ, పెండింగ్ ఓటరు దరఖాస్తులు వంటి పలు అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, అదనపు కలెక్టర్లు సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, రాబోయే పార్లమెంట్ ఎన్నికలను కట్టుదిట్టంగా నిర్వహించేందుకు ప్రతి జిల్లాలో ఎన్నికల ప్రణాళిక తయారు చేసుకోవాలని, ఓటరు జాబితా సవరణ, పోలింగ్ కేంద్రాలు, కౌంటింగ్ ఏర్పాట్లు, ఈవీఎం యంత్రాలు, నామినేషన్ల ప్రక్రియ పోలింగ్ సిబ్బంది శిక్షణ, మొదలగు అన్ని అంశాలతో కూడిన ప్రణాళిక రూపొందించా లని అన్నారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా పెండింగ్ దరఖాస్తులను ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం పరిష్కరించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని అన్నారు. జిల్లాలోని ప్రతి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉన్నాయో లేదో తనిఖీ చేయాలని అన్నారు. ఓటర్ జాబితా సవరణలో భాగంగా మరణించిన వ్యక్తులు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా తరలి వెళ్లిన వారి ఓటు వివరాలు నిబంధనల ప్రకారం తొలగించాలని అన్నారు. ఓటరు జాబితాలో వచ్చే మార్పులపై ఎప్పటి కప్పుడు రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తూ వారికి సమాచారం అందించాలని, రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశపు మినట్స్ కాపీలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. నూతన ఓటర్లకు ఓటరు గుర్తింపు కార్డు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, నూతనంగా మంజూరు చేసిన ఓటర్ కార్డు వివరాలను వెంటనే సంబంధిత ప్రింటర్లకు అందజేయాలని అధికారులకు సూచించారు. ఎన్నికల షెడ్యూల్ ను భారత ఎన్నికల కమీషన్ ప్రకటించిన వెంటనే ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలలో అమలు చేయాలని, దానికి తగిన విధంగా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన మేర పోలింగ్ సిబ్బంది సన్నద్ధం చేసుకోవాలని, ఇటీవల జరిగిన బదిలీల నేపథ్యంలో ఎన్నికల నిర్వహణలో పాల్గొనే వివిధ బృందాల్లోని సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేలా కార్యాచరణ రూపొందించాలని అన్నారు. ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించు కునేందుకు భారత ఎన్నికల కమిషన్ 85 సంవత్సరాల పైగా వృద్ధులకు పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించిందని, దీనికోసం ప్రత్యేకంగా సంబంధిత ఓటర్లు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని దరఖాస్తు చేసుకున్న ఓటర్లకు ఇంటి వద్ద ఓటు హక్కు కల్పించేందుకు ఏర్పాట్ల ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో దివ్యాంగులను మ్యాపింగ్ చేసి పోలింగ్ నాడు వారికి అవసరమైన రవాణా సదుపాయాలను కల్పించాలని, నామినేషన్ దాఖలు ఏర్పాట్లు పక్కాగా చేసుకోవాలని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో పోలింగ్ టర్న్ ఔట్ పెరిగే విధంగా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని, జిల్లాలో ఉన్న విద్యా సంస్థల్లో ఎలక్ట్రోరల్ లిటరసీ క్లబ్బులు ప్రారంభించి ఓటు ప్రాముఖ్యత గురించి వివరించాలని, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఓటు ప్రాముఖ్యత ప్రజలకు చేరే విధంగా వినూత్న రీతిలో కార్యక్రమాలను అమలు చేయాలని, వివిధ వర్గాలకు చెందిన వారిని తప్పనిసరిగా ఓటింగ్ లో పాల్గొనేలా ప్రత్యేక కార్యాచరణ తీసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలో నిర్వహిస్తున్న ఓటర్ అవగాహన కార్యక్రమాల గురించి ఎప్పటి కప్పుడు సామాజిక మాధ్యమాల్లో ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాలలో ప్రచారం కల్పించాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్లు దివాకర, రాంబాబు, స్వీప్ నోడల్ అధికారి లక్ష్మి నారాయణ, కోరుట్ల ఆర్డీఓ ఆనంద్ కుమార్, సంభందిత తహశీల్దార్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## 10 వతరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి బహూకరణ

**ఎల్కతుర్తి మార్చ్ 12 (ప్రజామంటలు):**
ఎల్కతుర్తి మండలంలోని దామెర గ్రామంలో జిల్లా పరిషత్ (బాలికల) ఉన్నత పాఠశాల చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశము మంగళవారం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుడిపెల్లి సదానందం సభాధ్యక్షత వహించిగా దామెర గ్రామ మాజి సర్పంచ్ గుండ ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనరు సభాధ్యక్షులు ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.... పదవ తరగతి వార్షిక పరీక్ష వ్రాయబోయే విద్యార్థులకు మంచి మార్కులు వచ్చే విధంగా కృషి చేయాలని, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఉత్తమ గ్రేడ్ తో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం ముఖ్య అతిథిగా మాజీ సర్పంచ్ గుండా ప్రతాపరెడ్డి హాజరై పరీక్ష రాయబోయే పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి (ప్యాడ్స్, స్కేల్లు, పెన్స్) అందజేసి శుభాకాంక్షలు తెలిపుతూ ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి చదివి పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించాలని జిల్లా స్థాయిలోనే దామెర అని చెప్పి ప్రథమ స్థాయిలో ఉండాలని వారు కోరుకుంటున్నట్టు ప్రతి ఒక్క విద్యార్థికి మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు గుండా ప్రతాప రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు.

## కరీంనగర్ కదనభేరి భారీ బహిరంగ సభకు బయలుదేరిన బిఆర్ఎస్ నాయకులు

**ఎల్కతుర్తి మార్చ్ 12 (ప్రజామంటలు):**
ఎల్కతుర్తి మండలంలోని బిఆర్ఎస్ పార్టీ ఎల్కతుర్తి మండల అధ్యక్షులు పిట్టల మహేందర్ ఆధ్వర్యంలో అన్ని గ్రామాల నుండి భారీగా నాయకులు కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తంగేడ శాలిని మహేందర్, సోషల్ మీడియా ఎల్కతుర్తి మండల అధ్యక్షులు గుండేటి సతీష్ గ్రామ అధ్యక్షులు మేకల బాబు మాజీ సర్పంచ్ ఎర్రబెల్లి సంపత్ రావు, బిఏ కొమురయ్య, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు భాష బోయిన కొమురయ్య వేముల సమ్మయ్య హింగే శివాజీ నడిపెల్లి ప్రేమ్ సాగర్ రావు సాతూరీ ప్రహల్లాద్ రావు శ్రీపతిరావు ఏంజాల కృష్ణ సాయి. వేముల శివకుమార్, శ్రీధర్ రావు, సల్పాల కుమారస్వామి, పుల్లింటి శ్రీనివాస్, మొలుగురి జేమ్స్, దాసరి కుమారస్వామి, వడ్డేపల్లి రాజ్ కుమార్ తదితరులు తరలివెళ్లారు.





# హర్యానాలో రాజకీయ చదరంగం

## సిఎం పదవికి మనోహర్ లాల్ ఖట్టర్ రాజీనామా

**చండీఘడ్,మార్చి12 (ప్రజామంటలు):** సార్వత్రిక ఎన్నికల ముంగిట హరియాణాలో అనూహ్య రాజకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. తాజాగా కీలక రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. బీజేపీ నేత మనోహర్ లాల్ ఖట్టర్ రాష్ట్ర ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. మంగళవారం ఉదయం రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయను కలిసిన అనంతరం రాజీనామా చేశారు. ఆయన బాటలోనే క్యాబినెట్ మంత్రులు కూడా తమ పదవులకు రాజీనామాలు చేశారు. ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న దుశ్యంత్ చౌతాలా సారథ్యంలోని జేజేపీతో లోక్‌సభ ఎన్నికల్లో సీట్ల సర్దుబాటు విషయంలో విభేదాలు రావడం ఈ పరిస్థితికి కారణమైంది. కాగా కొన్ని రోజులుగా కూటమిలో చీలికలు వచ్చే అవకాశం ఉందంటూ కథనాలు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజా పరిణామం చోటుచేసుకుంది. హర్యానా అసెంబ్లీలో మొత్తం 90 అసెంబ్లీ స్థానాలు ఉండగా 40 మంది ఎమ్మెల్యేలున్న బీజేపీ అతిపెద్ద పార్టీగా ఉంది. స్వతంత్ర ఎమ్మెల్యేల తో కలిసి తిరిగి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవచ్చునని బీజేపీ విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. కాగా గత అసెంబ్లీ ఎన్నికల తర్వాత దుశ్యంత్ చౌతాలా నేతృత్వంలోని జేజేపీతో బీజేపీ పొత్తు కుదుర్చుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఎంపీ సీట్ల విషయంలో బీజేపీ, జేజేపీ (జననాయక్ జనతా పార్టీ) కూటమిలో ఇబ్బందులు తలెత్తడంతో ఖట్టర్ పదవి నుంచి తప్పుకొన్నారు. ఈ క్రమంలో అసెంబ్లీలో సంపూర్ణ మెజార్టీ ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది. వెంటనే కొత్త ముఖ్యమంత్రిని ఎన్నుకోనున్నారు. బీజేపీఎల్పీ సమావేశం నిర్వహించి తదుపరి సీఎం అభ్యర్థిపై నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. రేసులో నయబ్ సైనీ ఉన్నట్లు సమాచారం. తాజా పరిణామాలతో ఇండిపెండెంట్ ఎమ్మెల్యేల తో బీజేపీ రాష్ట్రంలో సొంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేయాలని భావిస్తోంది. హరియాణా అసెంబ్లీలో 90 స్థానాలుండగా సర్కారు ఏర్పాటుకు 46 సీట్లు అవసరం. 2019 అసెంబ్లీ ఎన్నికల తర్వాత బీజేపీకి మెజారిటీ తక్కువగా రావడంతో జననాయర్ జనతా పార్టీతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. బీజేపీకి 41, జేజేపీకి 10, కాంగ్రెస్ కు 30 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. దీంతో పాటు బీజేపీకి ఆరుగురు స్వతంత్రులు, ఒక హర్యానా లోఖిత్ పార్టీ ఎమ్మెల్యే గోపాల్ కందా మద్దతు కూడా ఉంది. దీంతో జేజేపీ విడిపోయిన తర్వాత కూడా బీజేపీకి 48 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉంటుందని లెక్క తేలుతోంది.

## భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న అమిత్‌షా



**హైదరాబాద్,మార్చి12 (ప్రజామంటలు):**
హైదరాబాద్‌లో నిర్వహించిన బూత్ అధ్యక్షుల విజయ సంకల్ప సమ్మేళన సభలో పాల్గొన్న కేంద్ర మంత్రి అమిత్‌షా నేరుగా అక్కడి నుంచి ఓల్డ్ సిటీ వెళ్లారు. అక్కడ భాగ్యలక్ష్మీ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమిత్‌షా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజలో అమిత్‌షాతో పాటు కిషన్ రెడ్డి, హైదరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవి లత కూడా పాల్గొన్నారు. మాధవి లత ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఇదిలా ఉంటే అమిత్ షా రాకతో చార్మినార్ పరిసర ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. భారీ ఎత్తును పోలీసులు మోహరించారు.



మల్లాపూర్ మండలం లోని మొగిలిపేట గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ఆవిష్కరించడం జరిగింది. పాల్గొన్న మొగిలిపేట గ్రామ రజక సంఘ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు

## విద్యార్థిని విద్యార్థులకు ఓటర్ అవగాహన సదస్సు




**మెట్ పల్లి మార్చ్ 12 (ప్రజామంటలు):**
మెట్ పల్లి జ్ఞానోదయ డిగ్రీ హ్యాండ్ పీజీ కళాశాల లో నెహ్రూ యువ కేంద్ర విభాగం వారి ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు ఓటర్ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్వో శేఖర్ పాల్గొన్నారు. దీనిలో భాగంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థులకు ఓటు ప్రాధాన్యత గల బాధ్యత అని ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు ఓటు హక్కును వినియోగించుకొని సభ్య సమాజంలో సద్వినియోగం చేసుకొని ఓటు విలువ తో కూడిందని దానిని నిజాయితీగా ఓటు హక్కు వినియోగించుకోవాలని నవభారత నిర్మాణ కర్తలుగా విద్యార్థిని విద్యార్థులు ముందు ఉండాలని అన్నారు. కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ మాట్లాడుతూ పెద్దలు చెప్పినట్టుగా విద్యార్థిని విద్యార్థులు యువత ఓటు హక్కు వినియోగించుకొని దాని విలువ పెంచాలని దేశ గౌరవానికి ఓటు హక్కు అన్నారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్, ప్రిన్సిపాల్ కెవి సంతోష్, నెహ్రూ యువ కేంద్ర జిల్లా కార్యదర్శి అనిల్, వైస్ ప్రిన్సిపాల్ రాజు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు అభయహస్తంగా పొన్నం యువసేన



**ఎల్కతుర్తి మార్చ్ 12 (ప్రజామంటలు):**
హుస్నాబాద్ నియోజకవర్గం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని దామెర గ్రామంలో ఇటీవలే మరణించినటువంటి ఓరుసు బొందమ్మ వారి కుమారుడైన శ్రీనివాస్ ను వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన పొన్నం యువసేన నాయకులు. కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్ అనంతరం వారి కుటుంబ సభ్యులకు పొన్నం యువసేన ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యాన్ని అందజేసినామని తెలిపారు ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్ మాట్లాడుతూ.... కష్టకాలంలో నిరుపేద కుటుంబాలకు ఎల్లవేళలా పొన్నం యువసేన అండగా ఉంటుందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో కడారి రాజేందర్, కడారి సుధీర్, గొర్రె సదానందం, సాతూరి సదానందం, ఆల్లపు ప్రశాంత్, కడారి బక్రీద్, ఆల్లపు తిరుపతి, శివరాత్రి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## స్వశక్తి మహిళా సదస్సుకు తరలిన మండల మహాలక్ష్మి మహిళలు

భీమదేవరపల్లి మార్చ్ 12 (ప్రజామంటలు):





రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి పథకంలో భాగంగా మండల కేంద్రం నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానం మేరకు సికింద్రాబాద్ లోని పరేడ్ గౌండ్స్ లో నిర్వహించబోయే మహాలక్ష్మి, మహిళ శక్తి విధాన ఆవిష్కరణ కార్యక్రమానికి 2 బస్సుల్లో 100 మంది మహిళలు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీడీవో వీరేశం జెండా ఊపి బస్సును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ నాగరాజు, ఏపీవో దయానంద్, వివిధ రంగాలకు చెందిన మహిళలు పాల్గొన్నారు.

వేలేరు మండల కేంద్రంలో..

వేలేరు మండల కేంద్రం నుండి మహిళ సంఘాల ఏపీవో సుధ ఆద్వర్యంలో 2 బస్సుల్లో బయలుదేరారు. ఈ కార్యక్రమాన్ని వేలేరు జెడ్పిటిసి చాడ సరిత జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎంసీ చైర్మన్ జక్కుల రాజేంద్రప్రసాద్ కు ఘన సన్మానం

రాయికల్ మార్చ్ 12 ( ప్రజామంటలు):



రాయికల్ మండలం భూపతిపూర్ ఉన్నత పాఠశాలలో నాలుగు సంవత్సరాలు పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ గా పని చేసిన జక్కుల రాజేంద్ర ప్రసాద్ ను మంగళవారం ఘనంగా సన్మానించారు. ప్రసాద్ దాతలు, గ్రామ నాయకులు ,పూర్వ విద్యార్థుల సహకారం తో పాఠశాల అభివృద్ధిలో క్రియాశీల పాత్ర పోషిస్తూ, గ్రామానికి పాఠశాలకు మధ్య వారధిగా ఉంటూ, పాఠశాల ఉన్నతికి దోహదపడి, మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి కి కృషి చేశారని వక్తలు కొనియాడారు. అనంతరం పాఠశాల లో పదవ తరగతి విద్యార్థులు తొమ్మిదో తరగతి విద్యార్థులు వీడ్కోల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు యువీ రమణి, తాజా మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, వ్యవసాయ సహకారం సంఘం అధ్యక్షులు ముత్యం రెడ్డి, రామస్వామి, చిన్నయ్య, శంకరయ్య, మహేష్, గంగాధర్, తిరుమల, కార్తీక్, గంగారాజం, శ్రీనివాస్, నర్సయ్య లు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని మారుస్తామనడంపై తీవ్ర ఆగ్రహం

### బిజెపి ఎంపీ అనంత కుమార్ హెగ్డే దిష్టిబొమ్మ దహనం

భీమదేవరపల్లి మార్చ్ 12 (ప్రజామంటలు):



రాజ్యాంగం ద్వారానే ఆరుసార్లు ఎంపీగా గెలిచిన అనంత కుమార్ హెగ్డే దిష్టిబొమ్మను ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తాలో దహనం చేశారు. రాజ్యాంగ పీఠికలోని 'లౌకిక' పదాన్ని తొలగిస్తామని, రాజ్యాంగాన్ని మారుస్తామని కుట్రలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు తెలిపారు. బిజెపి ఎంపీ అనంత కుమార్ హెగ్డే పై దేశద్రోహం చట్టం కింద కేసు నమోదు చేయాలన్నారు. ప్రధాని మోడీ నైతిక బాధ్యత వహించి చట్ట ప్రకారం శిక్షించాలని డిమాండ్ చేశారు. బిజెపి, ఆర్.ఎస్.ఎస్, బజరంగ్ దళ్ దొంగ కుట్రలను ప్రజాస్వామ్య వాదులు తిప్పి కొట్టి రాబోయే ఎంపీ ఎన్నికలలో బిజెపికి తెగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం మండల కన్వీనర్లు బొల్లంపల్లి రాజు, ఎల్తూరి ప్రేమ్ రాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం, దళిత సంఘాల సీనియర్ నాయకులు దేగల సారయ్య, జిల్లా కార్యదర్శి తాల్లపెల్లి జగన్, మండల కో.కన్వీనర్లు కొమ్ముల రవీందర్, దాట్ల రాజు, జేరిపోతుల ఐలయ్య, దళిత నాయకులు తాడూరి చిరంజీవి, కండే సుధాకర్, గడిపే చంటి, సుతారి రాజమౌళి, దాట్ల రాజు కుమార్, రేణికుంట్ల ప్రసాద్, అంబాల తిరుపతి, చిట్యాల అశోక్, వేముల జగదీష్, ఎదులాపురం తిరుపతి తదితరుల పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమస్యలు వెంటనే పరిష్కరించాలని

### ఆర్.డి.ఓ. కు వినతి పత్రం

మెట్ పల్లి మార్చ్ 12 (ప్రజామంటలు):




అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మెట్ పల్లి నగర శాఖ అధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ రెవెన్యూ డివిజనల్ అధికారికి వినతి పత్రం అందజేశారు. అనంతరం నగర కార్యదర్శి కాసిపాక అరవింద్ మాట్లాడుతూ.... మన జగిత్యాల జిల్లాలో ఉన్నవే 4 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు. అందులో మన మెట్ పల్లి డిగ్రీ కళాశాల రెండవ స్థానంలో ఉంది. కళాశాల ప్రారంబై 10 సంవత్సరాలు కాబోతున్న కళాశాల గోడలు కూడా పూర్తి కానీ పరిస్థితి ఉంది. బస్టాండ్ కళాశాలకు దూరంగా ఉండడం వలన విద్యార్థులూ కళాశాలకీ వెళ్ళడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్ష కాలం వస్తే కళాశాలలోనికి వెళ్లలేని పరిస్థితి ఉంది. సెమిస్టర్ పరీక్షల సమయంలో కళాశాలలో సెంటర్ పడితే పరీక్ష రాసే విద్యార్థులు తరగతి గదిలో ఉండే గబ్బిలాలతో అవస్థలు పడుతున్నారు. తరగతి గదులలో కిటికీలు సరిగా లేక తరగతి గదిలోకి కోతులు వస్తున్నాయి. కావున ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ డిగ్రీ కళాశాలను బస్టాండ్ సమీపంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలోకి మార్చ వలసిందిగా కోరుతున్నం అని నగర కార్యదర్శ కాసిపాక అరవింద్ అన్నారు. లేని యెడల రాబోవు కాలంలో పలు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి కాసిపాక అరవింద్, కార్యవర్గ సభ్యులు జయంత్, గోపి, పవన్ కళ్యాణ్, విఘ్నేష్, సాయిరామ్, నాగరాజ్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ అంశం మంత్రి మండలిలో ప్రస్తావనకు పొన్నం హామీ

### గల్ఫ్ కార్మికుల సంక్షేమంపై సీఎంకు లేఖ

### తగిన చర్యలు తీసుకోవాలని సీఎం కార్యదర్శిని ఫోన్ లో కోరిన మంత్రి

హైదరాబాద్ మార్చ్ 12 (ప్రజామంటలు):




కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో 'గల్ఫ్ కార్మికుల సంక్షేమం, ఎన్నారైల సంక్షేమం' కోసం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని టిపిసిసి ఎన్నారై విభాగం చైర్మన్ డా. బి.ఎం. వినోద్ కుమార్, టిపిసిసి ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ గల్ఫ్ విభాగం కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి, గల్ఫ్ జెఏసీ ప్రధాన కార్యదర్శి స్వదేశ్ పరికిపండ్ల, ఏనుగు రమేష్ రెడ్డి మంగళవారం మంత్రి పొన్నం ప్రభాకర్ ను హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. గల్ఫ్ అంశంపై తగిన చర్యలు తీసుకోవాలని సీఎం కార్యదర్శి షానవాజ్ ఖాసీంను మంత్రి ఫోన్ లో కోరారు. తర్వాత సెక్రెటేరియట్ ను సందర్శించిన గల్ఫ్ సంఘాల ప్రతినిధులు సీఎం కార్యదర్శి షానవాజ్ ఖాసీం ను, సాధారణ పరిపాలన శాఖ (జిఎడి- ఎన్నారై) శాఖ అధికారి ఇ. చిట్టిబాబును కలిసి గల్ఫ్ సంక్షేమం ఫైల్ ను ముందుకు తీసికెళ్లాలని కోరారు. గల్ఫ్ దేశాల్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా, గల్ఫ్ కార్మికుల సంక్షేమం బోర్డు ఏర్పాటుకు వెంటనే చర్యలు చేపట్టాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి ఒక ప్రత్యేక లేఖ రాశారు. ఈరోజు జరిగే మంత్రి మండలి సమావేశంలో గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి తగిన చర్యలు తీసుకుంటామని గల్ఫ్ జెఏసి ప్రతినిధుల బృందానికి మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. గల్ఫ్ దేశాలలో పనిచేసే తెలంగాణ వలస కార్మికులక సామాజిక భద్రతకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని మంత్రి అన్నారు.

## పోషణ పక్వాడ - పోషణ పక్షోత్సవాలు

### మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో

గొల్లపల్లి మార్చ్ 12 (ప్రజామంటలు):



గొల్లపల్లి మండలం తిర్మలపూర్ గ్రామపంచాయతీ అవరణలో మంగళవారం పోషణ పక్వాడా మార్చ్ 9వ నుండి మార్చ్ 23వ తేదీ పోషణ పక్వడా కార్యక్రమాలు ప్రతి అంగ న్వాడీ కేంద్రాలలో నిర్వహించాలి.. పోషణ పక్వడా లో భాగంగా ఈ సంవత్సరం 3థీమ్ లు ఇందులో....

1. పోషణ భీ, పడాయి భీ
2. గిరిజన సంప్రదాయ ప్రాంతీయ & స్థానిక ఆహార పోషకాహారం పై అవగాహన
3. గర్భిణిల ఆరోగ్యం శిశు & చిన్న పిల్లల ఆహార ( ఐ.వై.సి.ఎఫ్.) ఆచరణలు.

పై 3 థీమ్ ల ప్రకారం అన్ని అంగన్వాడీ సెంటర్ లలో పోషణ పక్షం కార్యక్రమాలు 23వ తేదీ వరకు నిర్వహించాలని జిల్లా సంక్షేమ అధికారిణి వాణి శ్రీ అన్నారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలకు శ్రీమంతాలు, పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం ఈ కార్యక్రమంలో పోషణ పక్షం పోస్టర్స్ రిలీజ్ పిల్లల బరువు, ఎత్తులు ప్రతినెల సెంటర్ కి స్వయంగా వచ్చి చూపించడం, ఆహార పద్దతులు పాటించిన ఇద్దరు తల్లులకు జిల్లా సంక్షేమ అధికారిణి సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి వాణి శ్రీ , శిశు అభివృద్ధి పథకాధికారిణి నర్సింగారాణి, సెక్టార్ సూపర్వైజర్ మమత, జిల్లా పోషణ అభియాన్ కోఆర్డినేటర్ మధు, పంచాయతి సెక్రటరీ విక్రమ్, ప్రణీత, అంగన్వాడీ టీచర్స్ లలిత, లాల్ భీ, హరిత ఆశ కార్యకర్తలు, గర్భిణీలు బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

# ఔర్ ఏక్ బార్ మోదీజీ సర్కార్

### మరోసారి బీజేపీకి ఓటువేసేందుకు సిద్దంగా దేశ ప్రజలు

### బన్సీలాల్ పేట లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పర్యటన

సికింద్రాబాద్ మార్చి 12 (ప్రజామంటలు):



గత తొమ్మిదిన్నర ఏండ్లుగా ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశం అన్ని రంగాల్లో ముందుకు దూసుకువెళ్ళిందని, వచ్చే ఎన్నికల్లో మరోసారి మోదీని ప్రధానిగా చూడడానికి దేశ ప్రజలు సిద్దంగా ఉన్నారని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. మంగళవారం బన్సీలాల్ పేట డివిజన్ లో రెండు పవర్ బోర్లను ప్రారంభించిన కేంద్రమంత్రి అనంతరం ఐడీహెచ్ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని స్థానికులను ఉద్దేశించి ప్రసంగించారు. స్థానిక నాయకులు అంగముత్తు శ్రీనివాస్, మిట్టపల్లి శ్రీనివాస్ తో పాటు 25 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు బీజేపీ లో చేరారు. ఇప్పటి వరకు సికింద్రాబాద్ నుంచి మూడు వందేభారత్ ఎక్స్ప్రెస్ రైళ్ళను ప్రారంభించుకున్నామన్నారు. అలాగే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ను రూ 720 కోట్లతో ఆధునీకరిస్తున్నామని, దీనికి ప్రధాని భూమిపూజ చేసిన సంగతి గుర్తుచేశారు. ఇప్పటికి 20 శాతం పనులు వేగంగా పూర్తి అవుతున్నాయని అన్నారు. అలాగే నాంపల్లి రైల్వే స్టేషన్ రూ 350 కోట్లతో, కాచిగూడ స్టేషన్ ను రూ 450 కోట్లతో డెవలప్ చేస్తున్నామని తెలిపారు. చర్లపల్లిలో కొత్త రైల్వే స్టేషన్ టెర్మినల్ నిర్మాణం జరుగుతుందని కేంద్రమంత్రి తెలిపారు. 90 శాతం పనులు పూర్తయ్యాయని, వచ్చే ఏప్రిల్ , మే నెలలో ప్రజలకు అంకితం చేయడం జరుగుతుందన్నారు. సిటీలో కూడ అనేక అభివృద్ది పనులను చేపట్టినట్లు తెలిపారు. బస్తీ దవఖానల నిర్మాణం, సబ్సిడీ బియ్యం పంపిణీ లో కేంద్రం వాటా ఉందన్నారు. అర్హులైన వారందరికి ఎలక్ట్రిసిటీ బిల్లుల మాఫీ కోసం సంబందిత అధికారులతో మాట్లాడు తానని కిషన్ రెడ్డి హామినిచ్చారు. స్థానికుల నుంచి ఈమేరకు దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో జిల్లా బీజేపీ నాయకులు శ్యాంసుందర్, టి.రాజశేఖర్ రెడ్డి, ఆనంద్ యాదవ్, శివరామకృష్ణ, అంగముత్తు శ్రీనివాస్, కుర్మ శంకర్, ఎస్. రాజు, మర్రి పురూరవరెడ్డి, పీఎల్. శ్రీనివాస్, వై.శ్రీనివాస్, సురేశ్, శివలింగం, హరినాథ్, పవన్, గుంటి సత్యనారాయణ, సగత్వాళ్ వంశీ పాల్గొన్నారు.

## వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనకు మంత్రి పొన్నం రాక

చిగురుమామిడి మార్చి 12 (ప్రజామంటలు):



చిగురుమామిడి మండలములో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ చిగురుమామిడికి విచ్చేయుచున్నారని జెడ్పి ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ తెలిపారు. చిగురుమామిడి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టుటకు మండల పరిషత్ కార్యాలయంలో శిలాఫలకం వేయనున్నారు. అన్ని గ్రామాలలో త్రాగునీటి సమస్యను నివారించుటకు 31.50 లక్షల రూపాయలను, ప్రభుత్వ పాఠశాలలో మరుగు దొడ్ల నిర్మాణం మరియు 9 ఓపెన్ జిమ్ముల ఏర్పాటుకు 59.50 లక్షలు మొత్తం కలిపి 91.00 లక్షలను ఎస్ డి ఎఫ్ గ్రాంట్ నిధులను మంజూరు చేశారని తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 40 లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేయనున్నారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో ఆత్మీయ సన్మానం కార్యక్రమం ఏర్పాటు చేయనైనది. ఈ పత్రికా సమావేశంలో జడ్పీ ఫ్లోర్ లీడర్ తో పాటు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కంది తిరుపతి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టుమల్ల రవీందర్, అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్, పూల లచ్చిరెడ్డి పాల్గొన్నారు.

## సిఏఏ అమలు పట్ల 'భారత్ సురక్ష సమితి' సంబరాలు

జగిత్యాల మార్చి 12 (ప్రజామంటలు):





సిఏఏ అమలులోకి వచ్చినందున భారత్ సురక్ష సమితి నాయకులు సంబరాలు నిర్వహించారు. సిఏఏ అమలులోకి వచ్చినందున భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ.... పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ వంటి పొరుగు దేశాలలో హింసను ఎదుర్కొంటున్న కొన్ని మతాల ప్రజలకు పౌరసత్వం మంజూరు చేయడానికి మార్గం సుగమం చేస్తూ, పౌరసత్వ సవరణ చట్టం (సిఏఏ) కోసం నిబంధనలను భారత ప్రభుత్వం నోటిఫై చేయడంపై భారతీయులందరూ సంతోషం వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ మరియు అమిత్ షాలకు ధన్యవాదాలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసిఎస్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాథ%శీ%, నరెందుల శ్రీనివాస్, బాశెట్టి దుబ్బరాజం, వొద్దపెల్లి మురళి, గాదాసు భుమన్న, లక్ష్మ రెడ్డి, సిరిపురం గంగారాం, తునికి అంజన్న, కొత్తాకొండ బాలన్నా, చందా రత్నాకర్, ఎడమల వెంకన్న, సంపత్ రావు, గడ్డల సుగునకర్ రావు, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## 10వ రోజు జరిగిన ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షలు ప్రశాంతం

### హాజరు శాతం జనరల్ ఒకేషనల్ 97.47%

జగిత్యాల మార్చ్ 12 (ప్రజామంటలు):



ద్వితీయ సంవత్సర జనరల్ విద్యార్థులకు జరిగిన,భౌతిక శాస్త్రము ,అర్థశాస్త్రం పరీక్షలో 6005 మంది విద్యార్థులకు 5903 మంది హాజరైనారు. 102 మంది విద్యార్థులు గైరాజర్ అయినారు. ఒకేషనల్ విభాగంలో 1092 విద్యార్థులకు గాను 1015 మంది విద్యార్థులు హాజరైనా రు. 77 మంది విద్యార్థులు గైరాజరైనారు. మొత్తం మీద 97.47 శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనారు. ఈ రోజు ఫ్లయింగ్ స్క్వాడ్ లు, సిట్టింగ్ స్క్వాడ్ లు,డిస్ట్రిక్ట్ ఎగ్జామినేషన్ కమిటీ,మరియు పరీక్షల కన్వీనర్ కలిసి మొత్తం 16 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. ఇంటర్మీడియట్ మిగిలిన పరీక్షలలో విద్యార్థులు వారి పరీక్షా కేంద్రానికి ఉదయం 8:45 నిమిషముల కంటే ముందుగానే చేరుకుని వారికి కేటాయించిన సీట్లో కూర్చోవాలని పరీక్షల కన్వీనర్ బి. నారాయణ ఒక ప్రకటనలో తెలియజేశారు. మానసిక ఒత్తిడికి గురవుతున్న విద్యార్థులు టెలి మానస్ 14416 నెంబర్ కు ఫోన్ చేసి వైద్య సహకారాన్ని పొందవలసిందిగా పరీక్షల కన్వీనర్ ప్రకటనలో తెలిపారు.

## న్యూ బోయిగూడ లో అయోధ్య ప్రతిమల పంపిణీ

సికింద్రాబాద్ మార్చ్ 12 (ప్రజామంటలు):



సనత్ నగర్ నియోజకవర్గం బన్సీలాల్ పేట డివిజన్ న్యూ బోయిగూడ లోని జయనగర్ కాలనీ ప్రాంత వాసులకు రాష్ట్ర బీజేపీ యువమోర్చా నాయకులు మర్రి పురూరవరెడ్డి అయోధ్య శ్రీరామమందిర నమునా ప్రతిమలను అందచేశారు. 500 ఏండ్లుగా భారతీయుల శ్రీరామమందిర నిర్మాణ కలలను సాకారం చేసిన ప్రధాని మోదీకి అంతా రుణపడి ఉంటామన్నారు. కార్యక్రమంలో డివిజన్ బీజేపీ నాయకులు ప్రవీణ్, గుంటి సత్యనారాయణ, పార్శి పరమేశ్, కుమార్, కిరీటా, మంచాల గోపి, నరేశ్, సగత్ వాళ్ళ వంశీ తో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్ కెడిసి జగిత్యాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శ్రమదానం

జగిత్యాల మార్చ్ 12 ( ప్రజామంటలు):




రామకృష్ణ డిగ్రీ మరియు పీజీ కళాశాల జగిత్యాల వారి ఆధ్వర్యంలో పోరు మల్ల గ్రామంలో గ్రామపంచాయతీ మరియు పాఠశాల పరిసర ప్రాంతంలో శ్రమదానం చేయడం జరిగింది. తదనంతరం మధ్యాహ్నం జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన జాతీయ ఉత్తమ రైతు అవార్డు గ్రహీత నాగిరెడ్డి శ్రీనివాసరెడ్డి విద్యార్థులు ఉద్దేశించి వాలంటీర్లతో వ్యవసాయం అనేది చాలా ముఖ్యమైనది అని దేశంలో చాలా ప్రాముఖ్యతతో కూడుకున్నటువంటిదని విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు జే. రాకేష్ ఎండి అప్సర్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

### ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ

గన్నేరువరం మార్చ్ 12 (ప్రజామంటలు):






మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పెండింగ్ లో ఉన్న పనులు, చేయాల్సిన అభివృద్ధి పనులకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. అన్ని శాఖల అధికారులు సర్వసభ్య సమావేశానికి హాజరు కావాలని సూచించారు. ప్రస్తుతం గ్రామాలల్లో స్పెషల్ ఆఫీసర్ గా ఉన్న అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. వేసవి కాలంలో త్రాగునీటికి ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో అమలు చేస్తున్న గ్యారంటీ పథకాలను ప్రతి లబ్ధిదారుడికి అందించాలని అధికారులకు సూచించారు. గుండ్లపల్లి నుండి పొత్తూరు వరకు డబల్ రోడ్డు నిర్మాణానికి మేము ఆనాడు పోరాటం చేస్తే, అప్పుడున్న ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకోవాలని 70 కోట్లతో కేవలం ఒక జీవో తీసుకవచ్చి శంకుస్థాపన చేశారేతప్ప, రోడ్డు పనులు ప్రారంభించలేదని అన్నారు. వెంటనే ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఆర్థిక శాఖ నుండి పరిపాలన అనుమతులు తెచ్చి పనులు ప్రారంభించామనీ అన్నారు. అంతే కాకుండా మండలంలోని మైలారం డి 8 కాలువ కానీ, ఇతర సాగునీటి సమస్యలు ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళానని అన్నారు. త్వరలో ఆ సమస్యను కూడా పరిష్కరిస్తామని తెలిపారు. గన్నేరువరం మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించి మండల అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

## అప్పుల బాధ భరించలేక ఉరి వేసుకుని ఆత్మహత్య

ఇబ్రహీంపట్నం మార్చ్ 12 (ప్రజామంటలు):



ఇబ్రహీంపట్నం మండలంలోని ఎర్రపూర్ గ్రామానికి చెందిన మాలావత్ అమీలాల్ తండ్రి ధీప్లా 45 సంవత్సరాలు వయస్సు- కులము లంబాడీ అతనికి ఇద్దరు కూతుర్లు ఒక కుమారుడు కలరు. ఇద్దరు కూతుర్ల వివాహానికి చేసిన అప్పులు అందధ 6లక్షల రూపాయలు, అప్పుల బాధ బరించలేక తేది: 09.03.2024 ఉదయం 11:00 గంటలకు అతని ఇంట్లో లుంగీ తో ఊరి వేసు కొని వుండగా ఇంటి సమీపంలో ఉన్న అతని బార్య ప్రమీల కు అనుమానం వచ్చి చూసి చుట్టుపక్కల వారి సహాయంతోమెట్పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తిసుకువెళ్ళగా డాక్టర్ గారు మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్ తీసుకెళ్ళమనగా నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో రెండు రోజుల చికిత్స చేయించగా, అనంతరం మెరుగైన చికిత్స కోసం నిన్నటి రోజున తేది: 11.03.2024 ఉదయమ్ హోప్ ప్రైవేట్ హాస్పిటల్ తిసుకెల్లగా హోప్ హాస్పిటల్నందు చికిత్స పొందుతు నిన్నటి రోజున సాయత్రం 08:30 సమయం లో మరణించినాడు అని మృతుడి భార్య ప్రమీల ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్ తెలిపినారు.

## క్రికెట్ క్రీడాకారులకు టీ షర్టుల పంపిణీ



గన్నేరువరం మార్చి 12 (ప్రజామంటలు):

మండలంలోని మాదాపూర్ గ్రామంలోని క్రికెట్ క్రీడాకారులకు మాదాపూర్ డి.సి.యం.స్. ప్రోప్రైటర్ మాదిరి శ్రీనివాస్ టీ షర్ట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ౌా%. యువకులు అన్ని రంగాల్లో రాణించాలని, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగించే విధంగా ఉంటాయని అన్నారు. ఆటలో గెలుపు ఓటములు సహజమని, వాటిని సమానంగా స్వీకరిస్తూ, యువకులు తమలో దాగిన క్రీడా ప్రతిభను గుర్తించి ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాడుగుల కరుణాకర్ రెడ్డి, సురేష్, మనోజ్ కుమార్,ప్రసాద్, మహేష్, సుధాకర్, అరవింద్, రాజు, ప్రవీణ్, కిట్టు, క్రీడాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



గన్నేరువరం మండలంలోని సాంబయ్య పల్లి గ్రామంలో "నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణం కొరకు మాజీ సర్పంచ్ చింతలపల్లి నరసింహారెడ్డి తన సొంత భూమి నుండి రెండు గుంటల భూమి విరాళముగా ఇవ్వగా గ్రామ ప్రజలు, పెద్దలు సంతోషం వ్యక్తం చేసి మాజీ సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# సందీప్ కిషన్‌తో త్రినాధరావు సినిమా



విభిన్నమైన కథనాలు ఎంచుకుంటూ సినిమాలు చేస్తున్నారు టాలీవుడ్ యంగ్ హీరో సందీప్ కిషన్ ఇటీవల 'ఊరుపేరు భైరవకోన' చిత్రంతో ప్రేక్షకులను పలకరించాడు. సందీప్ తన 30వ సినిమాను ప్రకటించారు. 'ఎస్‌కె30' వర్కింగ్ టైటిల్‌ను ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'ధమాకా' మూవీతో మంచి హిట్ అందుకున్న దర్శకుడు త్రినాథరావు నక్కిన ఈ చిత్రాన్ని తెరకెక్కించనున్నారు. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్, హాస్య మూవీస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ చిత్రానికి ప్రసన్న కుమార్ బెజవాడ కథ, మాటలు అందిస్తున్నారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు త్వరలో వెల్లడికానున్నాయి. వినోదాత్మక చిత్రంగా తెరకెక్కిస్తారని టాక్ వినిపిస్తుంది. మరోవైపు సందీప్ కోలీవుడ్‌లోనూ సినిమాలు చేస్తున్నారు. ఇటీవల విడుదలైన తమిళ మూవీ 'కెప్టెన్ మిల్లర్'లో కీలక పాత్ర పోషించారు. ప్రస్తుతం 'రాయన్' చిత్రంలో నటిస్తున్నారు. ఈ రెండు సినిమాల్లోనూ ధనుష్ కథానాయకుడు. తండ్రి, కుమారుడు మధ్య జరిగే ఒక కథని వినోదాత్మకంగా రాసుకున్నారు. ముందుగా ఆ కథని శ్రీవిష్ణు, రావు రమేష్ చెయ్యాల్సి వుంది అని తెలిసింది. అయితే 'సామజవరగమన' సినిమా విడుదలవడం, అందులో శ్రీవిష్ణు, నరేష్ ఇద్దరూ కూడా తండ్రీ కొడుకులుగా చెయ్యడం ఆ సినిమా విజయవంతం అవ్వటం తెలిసిన విషయమే. అందుకని శ్రీవిష్ణు మళ్ళీ తండ్రీకొడుకుల కథ, ఇది కూడా వినోదాత్మకంగా ఉండటంతో వెంటనే అలాంటిదే ఎందుకు చెయ్యడం అని అతను ప్రసన్నకుమార్ కథని చెయ్యలేదు అని తెలిసింది. ప్రసన్నకుమార్ మరో శ్రీవిష్ణు చెయ్యను అనగానే, అతని స్థానంలో ఇంకొక నటుడు కోసం చూస్తూ ఈకథని తనకి సన్నిహితులైన వారికి చెప్పారు. ఆ వ్యక్తి ఈ కథని చిరంజీవి కుమార్తె సుష్మిత కి వినిపించారు, ఆమె వెంటనే కథ బాగుంది అని తన తండ్రి చిరంజీవితో ఈ సినిమా చెయ్యాలని భావించింది. ప్రసన్న కుమార్‌ని పిలిపించి చిరంజీవికి కథ చెప్పించింది అని, చిరంజీవికి బాగా నచ్చిందని ఒక వార్త అప్పట్లో హల్ చల్ చేసింది. అప్పుడే ఈ సినిమాకి కళ్యాణ్ కృష్ణ దర్శకుడు అనుకున్నారన్న వార్త కూడా వైరల్ అయింది. ఆ కథకి సిద్ధు జొన్నలగడ్డ చిరంజీవి కుమారుడుగా ఇందులో నటించనున్నాడు అన్న వార్త కూడా అప్పట్లో వైరల్ అయిన సంగతి అందరికి తెలిసిన విషయమే. ఏమైందేమో ఏమో సిద్ధు తనకి వేరే సినిమాలతో చాలా బిజీగా ఉండటంతో ఈ చిరంజీవి సినిమా చెయ్యడానికి అవలేదు. చిరంజీవి కూడా ముందుగా ఫాంటసీ సినిమా అయిన 'విశ్వంభర' చేద్దాం అని దర్శకుడు మల్లిడి వసిష్ఠతో చేస్తున్నారు. దానికితోడు సిద్ధు ప్లేస్ లో వేరే నటుల పేర్లు వినిపించినా, ఎందుకో చిరంజీవి ఈ ప్రాజెక్ట్ మీద అంతగా దృష్టి పెట్టలేదు. ఆలా చిరంజీవి తన కుమార్తెతో ప్రకటించిన ఈ సినిమా పక్కకి వెళ్ళిపోయింది. ఇప్పుడు మళ్ళీ అదే కథ తిరిగి తిరిగి సందీప్ కిషన్ దగ్గరికి వచ్చినట్టుగా తెలుస్తోంది. తాజాగా సందీప్ కిషన్, నక్కిన త్రినాథ రావు దర్శకత్వంలో ఎస్కె 30 అంటూ ఒక సినిమాని అధికారికంగా ప్రకటించారు. దీనికి బెజవాడ ప్రసన్న కుమార్ కథ ఇవ్వగా, రాజేష్ దండా నిర్మాత.




# దేవి చిత్రానికి 25 ఏళ్లు

కోడి రామకృష్ణ దర్శకత్వంలో తెరకెక్కిన సోషియో ఫాంటసీ చిత్రం 'దేవి'. అప్పట్లో సంచలనం సృష్టించిన ఈ సినిమా విడుదలై 25 ఏళ్లు పూర్తయింది. నటి ప్రేమ ప్రధానపాత్రలో నటించిన ఈ మూవీ గురించి ఆమె కొన్ని ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. షూటింగ్ సమయంలో జరిగిన సంఘటనను ఇటీవల ఓ ఇంటర్వ్యూలో గుర్తుచేసుకున్నారు. లేడీ ఓరియెంటెడ్ సినిమాలు తక్కువగా వస్తున్న రోజుల్లో తీసిన చిత్రం 'దేవి'. మంచి విజయాన్ని సాధించింది. ఆ స్థాయిలో విజయం సాధించడానికి ప్రధాన కారణం కోడి రామకృష్ణ గారే. సన్నివేశం బాగా వచ్చే వరకూ 50టేక్‌లు అయినా తీస్తారు. రాత్రిపగలూ పని చేశాం. డైలాగులు బాగా ప్రాక్టీస్ చేయించేవారు. దేవత ఎలా మాట్లాడుతుందో అలాగే మాట్లాడమని చెప్పేవారు. ఆ గెటప్ వేశాక హావభావాలు వాటంతట అవే వచ్చేస్తాయి. 'ఇలాంటి పాముల సినిమాలు ఎవరు చూస్తార'ని అనుకున్నాం. చిత్రీకరణ మొత్తం అయ్యాక చూసి నేనే ఆశ్చర్యపోయాను. షూటింగ్ సమయంలో ఒక వ్యక్తిని నిజంగానే పాము కాటేసింది. అతనిని ఆసుపత్రికి తీసుకెళ్లినా లాభం లేకుండా పోయింది. ఆ బాధతో మేం రెండు రోజులు షూటింగ్ ఆపేశాం. ÷–లకైమాక్స్ తీసేటప్పుడు కూడా మంచులో చాలా ఇబ్బందులు పడ్డాం' అని చెప్పారు. తన సినీ కెరీర్ గురించి మాట్లాడుతూ.. 'ఎయిర్‌హోస్టెస్ కావాలనేది నా కల. అయితే, మా అమ్మకు నన్ను ఓ నటిగా చూడాలని ఉండేది. ఆ విషయంలో మా ఇద్దరికీ గొడవ అవుతుండేది. ఆమె కలను ఎందుకు నెరవేర్చకూడదనిపించి మొదటిసారి 'సవ్యసాచి' అనే కన్నడ సినిమాలో నటించా. నటిగా తొలి ప్రయత్నంలోనే పరాజయం అందుకున్నా. అయినా 'ఓం'లో అవకాశం వచ్చింది. ఆ సినిమా సూపర్‌హిట్. నాకు వరుస అవకాశాలు వచ్చాయి. 'ధర్మచక్రం'తో తెలుగులోకి ప్రవేశించా. 'జగదేక వీరుడు అతిలోక సుందరి', 'క్షణ క్షణం' లాంటి సినిమాలు చేయలేకపోయాననే బాధ ఉంది. కెమెరా ముందు కనిపించడం కోసం ఏదో ఒక పాత్రను పోషించడం నాకు ఇష్టం లేదు. వైవిధ్యమైన పాత్రల్లో నటించాలని ఉందని ప్రేమ వెల్లడించారు.

# పకడ్బందీగా పదోతరగతి పరీక్షలు

## లీకేజీలకు ఆస్కారం లేకుండా కఠిన చర్యలు

## అధికారులకు సిఎం స్పష్టమైన ఆదేశాలు

## నో సెల్‌ఫోన్ జోన్‌గా పరీక్షా కేంద్రాలు

## చర్యలకు ఉపక్రమించిన అధికారులు

**హైదరాబాద్, మార్చి 12 (ప్రజా మంటలు):**
పదో తరగతి పరీక్షల నిర్వహణ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి సీరియస్‌గా ఉన్నారు. గతంలో అక్రమాలు జరిగిన నేపథ్యంలో పక్కాగా పరీక్షల నొఇర్వహణకు ఆదేశాలు ఇచ్చారు. ఈ క్రమంలోనే ఈసారి కఠిన ఆంక్షలతో పదో తరగతి పరీక్షలను నిర్వహించనున్నారు పరీక్షా కేంద్రాలవద్ద నో సెల్ ఫోన్ జోన్స్ ను ఏర్పాటు చేశారు. పరీక్ష జరిగేంత వరకూ అవసరమైతే జామర్లతో సిగ్నల్స్ ఆఫ్ చేయించే యోచనలో అధికారులు ఉన్నారు. విద్యార్థులు, ఇన్విజిలేటర్లు, స్క్వాడ్, సిబ్బందికి ఫోన్లను అందుబాటులో లేకుండా చూడనున్నారు. రూల్స్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. పరీక్ష కేంద్రం నుంచి ప్రశ్న పత్రాలు బయటికి వెళ్లకుండా, మాస్ కాపీయింగ్ జరుగకుండా కట్టుదిట్టంగా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. గత ఏడాది జరిగిన ఘటనల నేపథ్యంలో ఈసారి పక్కాగా పరీక్షలు నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 18 నుంచి ఎప్రిల్ 2 వరకు పదోతరగతి పరీక్షలు జరగనున్నాయి. 5.80 లక్షల మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు. పదో తరగతి పరీక్షల నిర్వహణపై అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ ఆదేశాలు జారీ చేశారు. పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ క్రమంలో మార్చి 18 నుంచి పదోతరగతి పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో అధికారులు పకడ్భందీగా ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా సెల్‌ఫోన్ల వినియోగంపై అధికారులు కఠిన ఆంక్షలు విధించారు. గతేడాది వాట్సాప్‌లో ప్రశ్నపత్రాలు హల్‌చల్ చేసిన నేపథ్యంలో అధికారులు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. పరీక్షాకేంద్రాలను 'నో సెల్‌ఫోన్' జోన్లుగా ప్రకటించారు. పరీక్ష సిబ్బంది, స్క్వాడ్ సహా ఇతర అధికారులందరికీ ఈ నిబంధనలు వర్తిస్తాయి. ఇక తనిఖీలకు వచ్చే అధికారులు, కలెక్టర్లు, పోలీస్, విద్యాశాఖ ఉన్నతాధికారులు సెంటర్లల్లోకి సెల్‌ఫోన్లు తీసుకెళ్లడాన్ని అనుమతించరు. వీరు తమ సెల్‌ఫోన్లను పరీక్ష కేంద్రం వెలుపలే పెట్టాల్సి ఉంటుంది. పోలీసులు తనిఖీలు చేసిన తర్వాతే లోపలికి అనుమతిస్తారు. ఒకవేళ ఎవరైనా ఈ నిబంధనలు ఉల్లంఘించి సెల్‌ఫోన్లతో విధులకు హాజరైతే వారిని సస్పెండ్‌చేస్తారు. పేపర్ లీకేజీలకు పాల్పడితే ఉద్యోగం నుంచి తొలగిస్తారు. పరీక్షల నిర్వహణకు రాష్ట్ర వ్యాప్తంగా 2,676 పరీక్షాకేంద్రాలను ఏర్పా టు చేశారు.ఆయాతేదీల్లో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. అయితే సైన్స్ పరీక్షకు మాత్రం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.50 వరకు, ఒకేషనల్ కోర్సుకు ఉదయం 9.30 నుంచి 11.30 గంటల వరకు పరీక్ష జరుగుతాయి. పరీక్షల నిర్వహణ దృష్ట్యా రాష్ట్రస్థాయిలో కంట్రోల్ రూంను ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఏమైనా సమస్యలుంటే 040 –23230942 నంబర్‌ను సంప్రదించవచ్చు. ఈ పరీక్షల నిర్వహణ దృష్ట్యా ఇప్పటికే 12 మంది ఉన్నతాధికారులను జిల్లాస్థాయి అబ్జర్వర్లుగా నియమించారు. విద్యార్థుల హాల్‌టికెట్లను ఇప్పటికే స్కూళ్లకు పంపించగా, విద్యార్థులు నేరుగా వెబ్‌సైట్ నుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకునే అవకాశాన్నిచ్చారు. విద్యార్థులు హాల్‌టికెట్ చూపిస్తే ఆర్టీసీ బస్సుల్లో పరీక్షాకేంద్రాల సమీప స్టేషన్ వరకు ఉచితంగా ప్రయాణించవచ్చు. ఇప్పటికే ఎస్సెస్సీ బోర్డు నామినల్‌రోల్స్, ఫొటో అటెండెన్స్ షీట్లు జిల్లాలకు చేర్చగా, తాజా గా ఓఎమ్మార్, ప్రశ్నపత్రాలు, సమాధానాల రాసే పేపర్లు, బుక్‌లెట్‌లను జిల్లాలకు పంపిస్తుస్నది.పదోతరగతి పబ్లిక్ పరీక్షల హాల్‌టిక్కెట్లు మార్చి 7న విడుదలైన సంగతి తెలిసిందే. అధికారిక వెబ్‌సైట్‌లో హాల్‌టికెట్లను అందుబాటులో ఉంచారు. పదోతరగతి రెగ్యులర్ విద్యార్థులతోపాటు, ప్రైవేట్, ఓపెన్ స్కూల్, ఒకేషనల్ విద్యార్థుల హాల్‌టికెట్లను కూడా విడుదల చేశారు. తమతమ పాఠశాలల లాగిన్ వివరాలతోపాటు.. తమ పేరు, జిల్లా పేరు, పాఠశాల పేరు, పుట్టిన తేదీ వివరాలు నమోదుచేసి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. షెడ్యూలు ప్రకారం మార్చి 18న ఫస్ట్ లాంగ్వేజ్, మార్చి 19న సెకండ్ లాంగ్వేజ్, మార్చి 21న థర్డ్ లాంగ్వేజ్, మార్చి 23న మ్యాథమెటిక్స్, మార్చి 26న ఫిజికల్ సైన్స్, మార్చి 28న బయలాజికల్ సైన్స్, మార్చి 30న సోషల్ స్టడీస్ పరీక్ష నిర్వహించనున్నారు. ఇక ఏప్రిల్ 1న ఓరియంటెల్ పేపర్–1, ఒకేషనల్ కోర్సులకు, ఏప్రిల్ 2న ఓరియంటెల్ పేపర్–2 పరీక్ష నిర్వహించనున్నారు.






# మళయాల సినిమాలో అనుష్క

కథానాయిక అనుష్క శెట్టి, జయసూర్య జంటగా నటిస్తున్న మలయాళ చిత్రం 'కథనార్– ది వైల్డ్ సోర్సెరర్' రోజిన్ థామస్ దర్శకత్వం వహిస్తున్నారు. మలయాళంలో స్వీటీ మొదటి చిత్రం. ఆమె షూటింగ్‌లో పాల్గొన్న ఫొటోలను దర్శకుడు ఇన్‌స్టాలో పోస్ట్ చేశారు. 'అనుష్క శెట్టి కథనార్‌లో భాగం అయ్యారు. ఆమెతో కలిసి వర్క్ చేస్తున్నందుకు ఆనందంగా ఉంది' అని నోట్ పెట్టారు. అనుష్క న్యూలుక్ చూసిన అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. 'లేడీ సూపర్‌స్టార్ అనుష్కను థియేటర్‌లో చూసేందుకు ఎదురుచూస్తున్నాం. స్వీటీకి అభిమానులందరి నుంచి శుభాకాంక్షలు' అని కామెంట్స్ పెడుతున్నారు. 'కథనార్' 14 భాషల్లో విడుదలకానుంది. కేరళలో జరిగిన కొన్ని వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమా రెండు భాగాలుగా విడుదల కానుంది. తెలుగులో దర్శకుడు క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో అనుష్క నటిస్తున్నారని సమాచారం. బలమైన కథాంశంతో ఈ చిత్రం తెరకెక్కుతోందని.. ఇందులో సవాల్‌తో కూడిన పాత్రలో కనిపించనున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. త్వరలో ఈ సినిమా వివరాలను అధికారికంగా ప్రకటించనున్నారు.

# డిమాండ్‌లో ఉన్న నటి మృణాల్ ఠాకూర్



ప్రస్తుతం మృణాళ్‌ఠాకూర్ టైమ్ నడుస్తున్నది. సీతారామం, హాయ్ నాన్న విజయాలతో మంచి దూకుడు మీద ఉన్నది ఈ అందాలభామ. ఈ మహారాష్ట్ర అందానికి మరో అద్భుతమైన అవకాశం వరించిందని ఫిల్మ్‌నగర్ టాక్. త్వరలో ప్రభాస్‌కి జోడీగా కనిపించనున్నదట మృణాళ్‌ఠాకూర్. వివరాల్లోకెళ్తే.. ప్రభాస్ కథానాయకుడిగా దర్శకుడు హను రాఘవపూడి త్వరలో ఓ పీరియాడికల్ డ్రామా తెరకెక్కించనున్నారు. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కనున్న ఈ సినిమాకు సంబంధించిన ప్రీప్రొడక్షన్ వర్క్ కూడా ఇప్పటికే మొదలైంది. ఈ సినిమాలో కథానాయికగా మృణాల్‌ని ఎంపిక చేశారన్న వార్త సాంఘిక మాధ్యమాల్లో బాగా వైరల్ అవుతున్నది. అయితే, దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన మాత్రం ఇంకా రాలేదు. అదే నిజమైతే మృణాళ్ రొ÷–టటె విరిగి నేతిలో పడ్డట్టే. ప్రస్తుతం మృణాళ్ 'ఫ్యామిలీస్టార్'లో కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే.

# ఆనంద్ సినిమా పవన్ కోసం రాసిందట



ఫలానా హీరోను దృష్టిలో పెట్టుకుని దర్శక, రచయితలు కథను రెడీ చేసుకోగా పలు కారణాల వల్ల అందులో వేరే హీరో నటించడం చిత్ర పరిశ్రమలో అప్పుడప్పుడూ జరుగుతుంటుంది. ఇలా వచ్చిన కొన్ని సినిమాలు ఊహించని విజయం అందుకున్నాయి, మరికొన్ని పరాజయం పొందాయి. ఈ జాబితాలో నిలిచిన ఓ హిట్ చిత్రం గురించి ఆసక్తికర విషయం తెలుసుకుందాం. ఆ మూవీ మరేదో కాదు 'ఆనంద్: మంచి కాఫీలాంటి సినిమా' చదువు పూర్తి కాగానే అమెరికా వెళ్లిన శేఖర్ కమ్ముల సినిమాపై ఆసక్తితో ఉద్యోగానికి రాజీనామా చేసి, ఫిల్మ్ మేకింగ్ కోర్సులో చేరిన సంగతి తెలిసిందే. తన అనుభవాన్ని రంగరించి రాసుకున్న తొలి స్క్రిప్టు 'డాలర్ డ్రీమ్స్'. తెలుగు, ఇంగ్లిష్‌లో రూపొందిన ఆ సినిమా కమర్షియల్‌గా హిట్ కాలేదుగానీ 'బెస్ట్ డెబ్యూ డైరెక్టర్'గా శేఖర్‌కు జాతీయ అవార్డు అందించింది. వసూళ్లపరంగానూ విజయం సొంతం చేసుకోవాలనే కసితో తదుపరి ప్రయత్నంగా 'ఆనంద్' స్టోరీని రాసుకున్నారు. పవన్ కల్యాణ్ (ఖజీలిజీని ఐజీ÷ూజీని)ను దృష్టిలో పెట్టుకునే ఈ కథను సిద్ధం చేశానని, కానీ ఆయన్ను సంప్రదించలేదని శేఖర్ ఓ సందర్భంలో తెలిపారు. ఎందుకు మీట్ అవలేదనే విషయాన్ని ప్రస్తావించలేదు. అలా పవన్‌ను ఊహించుకుని రాసుకున్న ఆ స్టోరీలో.. అప్పటికి మూడు సినిమాల అనుభవం ఉన్న రాజా 'ఆనంద్'గా నటించి మంచి క్రేజ్ తెచ్చుకున్నారు. హీరోయిన్‌గా ముందుగా అసిన్, సదాను అనుకున్నా చివరకు ఆ అవకాశం కమలినీ ముఖర్జీకి దక్కింది. చిరంజీవి నటించిన 'శంకర్‌దాదా ఎంబీబీఎస్' రిలీజ్ డేట్‌నే 'ఆనంద్' టీమ్ కూడా ఫిక్స్ చేసుకోవడం అప్పట్లో హాట్ టాపిక్. 2004 అక్టోబరు 15న బాక్సాఫీసు ముందుకొచ్చిన ఈ రెండు చిత్రాలు మంచి విజయాన్ని అందుకున్నాయి. మరోవైపు, పవన్‌పై ఉన్న అభిమానంతో ఆయనతో సినిమా చేసేందుకు శేఖర్ ఆసక్తి చూపిస్తున్నారని, 'లీడర్ 2'ను పవన్ హీరోగా తెరకెక్కించే ఆలోచనలో ఉన్నారంటూ గతంలో జోరుగా ప్రచారం సాగింది.



# ఐసీసీ అవార్డును కైవసం చేసుకున్న యశస్వి జైస్వాల్..!





ప్రస్తుత టీమిండియా ఓపెనర్ యశస్వి జైస్వాల్ క్రికెట్ చరిత్రలో రికార్డుల మోత మోగిస్తున్నాడు అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. తాజాగా ముగిసిన టీమిండియా, ఇంగ్లాండ్ టీంల మధ్య జరిగిన టెస్టు సిరీస్ లో యశస్వి జైస్వాల్ పరుగుల వరద పారించడంతో అనేక కొత్త రికార్డులను సృష్టించాడు. తాజాగా ముగిసిన 5 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ లో భాగంగా బ్యాట్‌తో విధ్వంసం సృష్టించి ఇంగ్లాండ్ బౌలర్లని ఉతికిపారేశాడు. ఇందులో ముఖ్యంగా వరుస డబుల్ సెంచరీలు సాధించిన యంగ్ ప్లేయర్ గా జైస్వాల్ రికార్డు బద్దలు కొట్టాడు.ఇక, ఈ సిరీస్ లో యశస్వి జైస్వాల్ 712 రన్స్ చేసి అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. ఎంతో అద్భుతమైన ఆటతీరుతో ముందుకు వెళ్తున్న యశస్వి జైస్వాల్ ను తాజాగా ఐసీసీకి చెందిన అవార్డు వరించింది. ఇక ఈ విషయం చూస్తే.. ఫిబ్రవరి నెలకు గానూ జైస్వాల్ ను " ప్లేయర్ ఆఫ్ ది మంత్ " గా ఐసీసీ ఎన్నుకుంది. ఇక ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు కొరకు జైస్వాల్ తో పాటు న్యూజిలాండ్ నుండి కేన్ విలియమ్సన్, శ్రీలంక నుండి పాతుమ్ నిస్సాంకలు గట్టి పోటీ ఇచ్చారు. ముందుగా ఈ ముగ్గురు ఆటగాళ్లను ప్లేయర్ ఆఫ్ ది మంత్ గా ఐసీసీ నామినేట్ చేయగా.. ఇందులో న్యూజిలాండ్ కు చెందిన కేన్ విలియమ్సన్, శ్రీలంకకు చెందిన పాతుమ్ నిస్సాంకలను వెనక్కినెట్టి జైస్వాల్ ఈ ప్రతిష్టాత్మక ఐసీసీ అవార్డును గెలుపొందాడు. ముందుముందు ప్రపంచంలోనే అత్యుత్తమ ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్ గా యశస్వి జైస్వాల్ రాణిస్తాడని అతని గణాంకాలు చెబుతున్నాయని ఐసీసీ ఈ సందర్భంగా తెలిపింది. ఇక ప్రస్తుతం నడుస్తున్న ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా జైస్వాల్ నిలిచాడని ఐసీసీ పేర్కొంది. గడిచిన నెలలో ఇంగ్లండ్ పై వరుస మ్యాచ్ లలో ఏకంగా రెండు అద్భుతమైన డబుల్ సెంచరీలను సాధించాడు. మొదటి డబుల్ సెంచరీ విశాఖపట్నంలో జరిగిన టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో 219 పరుగులు చేసాడు., ఆపై రాజ్ కోట్ లో జరిగిన మరుసటి టెస్టు మ్యాచ్ రెండో ఇన్నింగ్స్ లో డబుల్ సెంచరీని సాధించాడు. ఇకపోతే యశస్వి జైస్వాల్ కేవలం వరుస డబుల్ సెంచరీలు మాత్రమే కాకుండా ఫిబ్రవరి మాసంలో జైస్వాల్ అనేక రికార్డులను కొల్లగొట్టాడు.

# "పాకిస్తాన్ హిందువులు స్వేచ్ఛగా ఉపిరి పీల్చుకుంటారు"

## సీఏఏకి మద్దతుగా పాక్ మాజీ స్టార్ క్రికెటర్ డానిష్ కనేరియా



పాకిస్తాన్ మాజీ స్టార్ క్రికెటర్ డానిష్ కనేరియా భారత పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ) అమలుకు మద్దతు తెలిపారు. 2015కి ముందు భారత్‌కి తరలివెళ్లిన శరణార్థులకు సంబంధించి, సీఏఏ నిబంధనలు పాకిస్తానీ హిందువులందరికీ మంచివని కనేరియా ప్రశంసించారు.

పాకిస్తానీ హిందువులు ఇప్పుడు స్వేచ్ఛగా ఊపిరిపీల్చుకోగలుగుతారు అని కనేరియా ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. సీఏఏని అమలు చేసినందుకు భారత ప్రధాని నరేంద్రమోడీకి, హోంమంత్రి అమిత్ షాలకు ధన్యవాదాలు తెలిపారు.పాకిస్తాన్ క్రికెట్ టీంలో లెగ్ స్పిన్నర్‌గా సేవలందించిన డానిష్ కనేరియా, ఆ జట్టుకు ఆడిన రెండో హిందువుగా ప్రసిద్ధి చెందారు. అనిత్ దల్పత్ తర్వాత పాకిస్తాన్ క్రికెట్ టీంకి ప్రాతినిధ్యం వహించారు. ఇటీవల పాక్ జట్టులో తనపై ఇతర క్రికెటర్లు చూపిన మతవివక్షను కూడా ఆయన వెల్లడించారు. తాను హిందువు అని, అఫ్రిది వంటి ఆటగాళ్లు తనపై వివక్ష చూపించేవారని పేర్కొన్నారు. పాకిస్తాన్ తరుపున 2000-2010 క్రికెట్ ఆడిన కనేరియా 61 టెస్టుల్లో 261 వికెట్లు పడగొట్టారు. 18 వన్డేలు ఆడారు. సోమవారం సీఏఏని అమలు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ చట్టం ద్వారా పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ దేశాల్లో మైనారిటీలుగా ఉండీ, మతవివక్ష ఎదుర్కొంటూ భారత దేశానికి శరణార్థులుగా వచ్చిన వారికి ఈ దేశ పౌరసత్వాన్ని ఇస్తుంది. ముస్లిమేతర హిందువులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు మరియు పార్సీకు పౌరసత్వం రానుంది. డిసెంబర్ 21, 2014కి ముందు దేశానికి వచ్చిన వారు మాత్రమే పౌరసత్వానికి అర్హులు.

# ముంబై ఇండియన్స్‌కు సూర్యకుమార్ దూరం!

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2024 మార్చి 22 నుంచి ఆరంభం కానుంది. టోర్నీ తొలి మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తలపడనున్నాయి. ఇక మార్చి 24న నరేంద్ర మోదీ స్టేడియంలో ముంబై ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్ జట్లు ఢీకొట్టనున్నాయి. ఈ మ్యాచ్‌కు ముందు ముంబైకి భారీ షాక్ తగిలింది. స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ మొదటి రెండు మ్యాచులకు దూరం కానున్నాడని సమాచారం. స్పోర్ట్స్ హెర్నియా సర్జరీ చేయించుకున్న సూర్య ముంబై ఆడే తొలి రెండు మ్యాచ్‌లకు అందుబాటులో ఉండే అవకాశాలు తక్కువగా ఉన్నాయని తెలుస్తోంది?. ఈ ఏడాది ఆరంభంలో స్పోర్ట్స్ హెర్నియా సర్జరీ చేయించుకున్న



సూర్యకుమార్ యాదవ్.. బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ) వైద్య బృదం పర్యవేక్షణలో ఉన్నాడు. అయితే సూర్య ఇంకా బ్యాటింగ్ ప్రాక్టీస్ ఆరంబించలేదని తెలుస్తోంది. ఇటీవల మిస్టర్ 360 తన పోస్ట్ చేసిన వీడియోలలో ఎక్కడా బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తున్నట్లు లేదు. దీంతో సూర్య ఇంకా పూర్తి ఫిట్‌నెస్ సాధించలేదని అర్థమవుతోంది. ఎన్‌సీఏ అతడికి ఎన్‌ఓసీ ఇచ్చేందుకు మల్లగుల్లాలు పడుతున్నట్లు తెలుస్తోంది.ఒకవేళ సూర్యకుమార్ యాదవ్ తొలి రెండు మ్యాచ్‌లకు దూరమైతే.. ముంబై ఇండియన్స్‌కు ఎదురుదెబ్బే అని చెప్పాలి. ఐపీఎల్ 17వ సీజన్ ఆరంభానికి ఇంకా 10 రోజుల సమయం ఉన్న నేపథ్యంలో సూర్యకుమార్ యాదవ్ పూర్తి ఫిట్‌నెస్ సాధిస్తాడో లేదో చూడాలి. ఐపీఎల్‌లో 139 మ్యాచులు ఆడిన సూర్య.. 3249 రన్స్ చేశాడు. ఇందులో ఓ సెంచరీ, 21 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. సూర్య చాలా ఏళ్లుగా ముంబైకి ఆడుతున్న విషయం తెలిసిందే.

# ముషీర్ ఖాన్ అద్భుత సెంచరీ



ముంబై, విదర్భ జట్ల మధ్య వాంఖడే స్టేడియంలో జరుగుతున్న రంజీ ట్రోఫీ ఫైనల్ మూడో రోజు ముషీర్ ఖాన్ చరిత్ర సృష్టించాడు. ముంబై రెండో ఇన్నింగ్స్‌లో ముషీర్ అద్భుత సెంచరీ చేశాడు. దీంతో సచిన్ టెండూల్కర్ రికార్డును బద్దలు కొట్టాడు. రంజీ ట్రోఫీ ఫైనల్‌లో సెంచరీ చేసిన ముంబై తరపున అతి పిన్న వయస్కుడైన బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. ముషీర్ 19 ఏళ్ల 14 రోజుల వయసులో సెంచరీ సాధించాడు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. ముషీర్ సెంచరీ సాధించిన సమయంలో క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్ స్టేడియంలో కూర్చుని మ్యాచ్ చూస్తుండడం గమనార్హం. అంటే, మాస్టర్ బ్లాస్టర్ ముందే ఈ రికార్డును ముషీర్ బద్దలు కొట్టాడు. సచిన్ టెండూల్కర్ తన 22వ పుట్టినరోజుకు ఒక నెల ముందు 1994-95 సీజన్‌లో పంజాబ్‌పై ఫైనల్‌లో సెంచరీ సాధించాడు. ఆ తర్వాత సచిన్ రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ సెంచరీలు సాధించాడు. 19 ఏళ్ల ముషీర్ 255 బంతుల్లో సెంచరీ పూర్తి చేశాడు. 326 బంతుల్లో 136 పరుగుల ఇన్నింగ్స్ ఆడి ఔట్ అయ్యాడు. కానీ, అప్పటికి ముషీర్ ఈ మ్యాచ్‌లో ముంబైని డ్రైవింగ్ సీట్లో కూర్చోబెట్టాడు. కెప్టెన్ అజింక్య రహానేతో కలిసి 130 పరుగుల భాగస్వామ్యాన్ని, ఆ తర్వాత శ్రేయాస్ అయ్యర్‌తో కలిసి 168 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. 95 పరుగుల ఇన్నింగ్స్ ఆడి శ్రేయాస్ అయ్యర్ కూడా ఔటయ్యాడు. ప్రస్తుతం ముషీర్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. రంజీ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్స్‌లో డబుల్ సెంచరీ సాధించాడు. ఆ తర్వాత సెమీఫైనల్లో హాఫ్ సెంచరీ సాధించి ఇప్పుడు ఫైనల్లో సెంచరీ చేసి ముంబైని టైటిల్ దిశగా తీసుకెళ్తున్నాడు. ముషీర్ ఇన్నింగ్స్ 136 పరుగులు చేసి, పెవిలియన్ చేరాడు. రాసే సమయానికి ముంబై తన రెండో ఇన్నింగ్స్‌లో 7 వికెట్ల నష్టానికి 373 పరుగులు చేసింది. ప్రస్తుతం ముంబై ఆధిక్యం 492 పరుగులకు చేరింది. ముషీర్ ఖాన్ అండర్-19 ప్రపంచకప్‌లో కూడా బాగా బ్యాటింగ్ చేశాడు. 7 ఇన్నింగ్స్‌లలో 60 సగటుతో 360 పరుగులు చేశాడు.

# దీప్తి శర్మ ఒంటరి పోరాటం వృధా

ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ 2024లో యూపీ వారియర్జ్ మరియు గుజరాత్ జెయింట్స్ మధ్య బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరిగింది.ఈ మ్యాచ్‌లో తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన గుజరాత్‌కి ఓపెనర్స్ దగ్గర నుంచి గుడ్ స్టార్ట్ లభించింది.కెప్టెన్ బెత్ మూనీ వీరోచిత ఇన్నింగ్స్ తో గుజరాత్ నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 152 పరుగులు చేసింది. కెప్టెన్ బెత్ మూనీ (52 బంతుల్లో 74 నాటౌట్‌బీ 10 ఫోర్లు, 1 సిక్స్) దూకుడుగా ఆడి హాఫ్ సెంచరీ సాధించగా, లారా వాల్‌వార్ట్ (30 బంతుల్లో 43బీ 8 ఫోర్లు, 1 సిక్స్) రాణించింది. వారియర్జ్ బౌలర్లలో సోఫీ ఎకెల్‌స్టోన్ 3, దీప్తి శర్మ 2 వికెట్లు పడగొట్టారు.153 పరుగులు లక్ష ఛేదనతో ఇన్నింగ్స్ స్టార్ట్ చేసిన వారియర్జ్‌కి "షబ్నమ్" తాను వేసిన మొదటి ఓవర్ లోనే కెప్టెన్ అలెక్స్ హీలీ,ఓనెడౌన్ బాట్స్మన్ చమరి అతపత్తును పెవిలిన్ కి పంపింది. ఆదిలోనే తడబడిన వారియర్జ్‌కి దీప్తి శర్మ(60బంతుల్లో 88: 9ఫోర్లు , 4సిక్సస్ )ఒంటరి పోరాటంతో రాణించినా వారియర్జ్ ఓటమిపాలైంది. నిర్ణీత 20 ఓవర్లలో వారియర్జ్ 5 వికెట్లు కోల్పోయి 144 పరుగులకే పరిమితమైంది. దీప్తితో పాటు పూనమ్ ఖేమ్నర్ (36 బంతుల్లో 36బీ 3 ఫోర్లు, 1 సిక్స్) పోరాడినా వారియర్జ్‌కు గెలిపించలేకపోయారు. చివరి ఓవర్లో 26 పరుగులు అవసరం కాగా దీప్తి 2 సిక్సర్లు సహా 17 పరుగులు సాధించినప్పటికీ వారియర్జ్ లక్ష్యానికి 9 పరుగుల దూరంలో నిలిచిపోయింది.ఈక ఇ మ్యాచ్‌లో గుజరాత్ జెయింట్స్ గెలిచినప్పటికీ ప్లే ఆఫ్స్‌కు చేరుకోవడం కష్టమే అవుతుంది.ఒకవేళ గుజరాత్ ప్లే ఆఫ్స్ కి చేరుకోవాలి అంటే ఆర్సీబీ , వారియర్జ్ మిగిలిన మ్యాచ్స్ లో ఓడిపోవాలి అలానే గుజరాత్ అత్యధిక నెట్ రన్ రేట్ తో గెలవలిసి ఉంటుంది. ఢిల్లీ, ముంబై ఇండియన్స్ ఇదివరకే ప్లే ఆఫ్స్ బెర్త్‌లు ఖరారు చేసుకోగా.. ఆర్సీబీ మరో బెర్త్ రేసులో ముందుంజలో ఉంది.



# టీ20 ప్రపంచకప్ నుంచి మహ్మద్ షమీ ఔట్

జూన్‌లో ప్రపంచకప్ ప్రారంభమవుతుంది. దానికి ముందు జరిగే ఐపీఎల్ 2024 సీజన్ టీమ్ ఇండియా ప్రపంచకప్‌కు సిద్ధం కావడానికి సహాయపడుతుంది. అయితే అంతకుముందే టీమిండియా స్టార్ బౌలర్ మహ్మద్ షమీ కూడా టీ20 ప్రపంచకప్‌నకు దూరమయ్యాడు. మరి, షమీ తిరిగి మళ్లీ భారత జట్టులోకి ఎప్పుడు వస్తాడో తెలుసుకుందాం.. కెట్ ప్రేమికులను ఉర్రూతలూగించే ఐపీఎల్ ప్రారంభానికి మరికొన్ని రోజులు మిగిలి ఉన్నాయి. ఈ మిలియన్ డాలర్ల టోర్నీ మార్చి 22 నుంచి ప్రారంభమై మే నెలాఖరులో ముగుస్తుంది. ఆ తర్వాత టీ20 ప్రపంచకప్ ఫీవర్‌గా మారనుంది. జూన్ నుంచి పొట్టి ప్రపంచకప్ ప్రారంభం కానుండగా, దానికి ముందు జరిగే ఐపీఎల్ టీమ్ ఇండియా ప్రపంచకప్‌కు సన్నద్ధం కావడానికి ఉపయోగపడుతుంది. అయితే, అంతకంటే ముందే టీమిండియాకు షాకింగ్ న్యూస్ వచ్చింది. భారత జట్టు స్టార్ బౌలర్ మహ్మద్ షమీ టీ20 ప్రపంచకప్ ఆడడం అనుమానమేనని తెలుస్తోంది.2023 వన్డే ప్రపంచకప్ తర్వాత గాయం కారణంగా భారత జట్టుకు దూరమైన మహ్మద్ షమీ ప్రస్తుతం పాదాల శస్త్రచికిత్స నుంచి కోలుకుంటున్నాడు. ప్రస్తుత సమాచారం ప్రకారం షమీ ఐపీఎల్‌కు దూరమయ్యాడు. ఇప్పటి వరకు వినిపిస్తున్న సమాచారం ప్రకారం.. టీ20 ప్రపంచకప్ నుంచి కూడా ఔట్ కానున్నాడు.ఈ ఏడాది సెప్టెంబర్‌లో బంగ్లాదేశ్‌తో స్వదేశంలో జరగనున్న టెస్టు సిరీస్ ద్వారా షమీ తిరిగి జట్టులోకి రాగలడని షమీ పునరాగమనంపై సమాచారం అందించిన బీసీసీఐ సెక్రటరీ జైషా అన్నారు. అంటే జూన్‌లో జరగనున్న టీ20 ప్రపంచకప్‌నకు షమీ అందుబాటులో ఉండడు. జైషా మాట్లాడుతూ.. షమీకి శస్త్రచికిత్స విజయవంతమైందని, అతడు లండన్ నుంచి భారత్‌కు వచ్చాడని తెలిపాడు. బంగ్లాదేశ్‌తో స్వదేశంలో జరిగే సిరీస్‌తో షమీ తిరిగి జట్టులోకి వచ్చే అవకాశం ఉంది.సెప్టెంబర్‌లో బంగ్లాదేశ్‌తో రెండు



టెస్టులు, మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భారత్ తలపడనుంది. జైషా ప్రకారం, ఈ సిరీస్‌లో షమీ టీమ్ ఇండియాకు ప్రాతినిధ్యం వహిస్తాడు. గతేడాది నవంబర్ 2023లో జరిగిన వన్డే ప్రపంచకప్‌లో మహమ్మద్ షమీ అద్భుత ప్రదర్శన చేశాడు. ఆడిన 7 మ్యాచ్‌ల్లో 24 వికెట్లు పడగొట్టి టోర్నీలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు.షమీతో పాటు కేఎల్ రాహుల్ పునరాగమనంపై అప్‌డేట్ ఇస్తూ, కేఎల్ రాహుల్ ప్రస్తుతం ఎన్‌సీఏలో ఉన్నారని, పునరావాసం ప్రారంభించారని జైషా చెప్పారు. అంటే రాబోయే ఐపీఎల్‌లో రాహుల్ ఆడుతున్నట్లు కనిపిస్తోంది.

EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com